# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్






ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,252 | పేజీలు -12 | ఆదివారం -12 - జూలై - 2026 | వెల రూ.2/-


## బలహీన ముఖ్యమంత్రిని కాదు

కోల్‌కతా: సామాజిక ఉద్రిక్తతలను రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఏమాత్రం సహించబోనని పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి హెచ్చరించారు. తాను మమతా బెనర్జీలా బలహీన, పిరికి ముఖ్యమంత్రిని కాదని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం ముర్షిదాబాద్ జిల్లాలోని రెజీనగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎవరిపేరును ప్రస్తావించకపోయినా, ఆమ్ జనతా ఉన్నయన్ పార్టీ (ఏజేయూపీ) అధ్యక్షుడు, ఎమ్మెల్యే హుమాయున్ కబీర్‌ను ఉద్దేశించి



2లో

## వియత్నాంలో ఘోర ప్రమాదం.. ఏపీ, తెలంగాణ వాసులతో వెళుతున్న బోట్ మునక... 15 మంది మృతి



2లో

- వియత్నాంలో భారత పర్యాటకులతో వెళుతున్న స్పీడ్‌బోట్ బోల్తా
- ప్రమాదంలో గాయపడిన పలువురి పరిస్థితి విషమం
- ఫు క్వాక్ దీవి సమీపంలో అదుపుతప్పిన పడవ

## కేరళలో అనస్థీషియా వికటించి 18 నెలల బాలుడి మృతి





2లో

ఢిల్లీ: కేరళలోని కన్నూర్‌లో తీవ్ర విషాద చోటుచేసుకుంది. పెదవికి అయిన చిన్న గాయానికి కుట్లు వేసే క్రమంలో ఇచ్చిన అనస్థీషియా (మత్తుమందు) వికటించి 18 నెలల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మరణించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా, పోలీసులు సంబంధిత అనస్థటిస్ట్‌పై కేసు నమోదు చేశారు. కన్నూర్ జిల్లాకు చెందిన సూరజ్,

## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య శతాబ్దపు క్రీడా సంబంధాలు: ప్రధాని మోదీ

- ★ క్రీడలు దేశాల మధ్య శక్తిమంతమైన వారధిగా పనిచేస్తాయన్న ప్రధాని మోదీ
- ★ న్యూజిలాండ్‌తో శతాబ్దపు క్రీడా సంబంధాలను గుర్తు చేసుకున్న ప్రధాని
- ★ ఆక్లాండ్‌లో న్యూజిలాండ్ ప్రధానితో కలిసి స్పోర్టింగ్ షోకేస్‌లో పాల్గొన్న మోదీ
- ★ ఆస్ట్రేలియాతోనూ క్రీడా సహకారం కోసం ప్రత్యేక రోడ్‌మ్యాప్ ప్రారంభం
- ★ భారత్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్, ఆస్ట్రేలియాలో 2032 ఒలింపిక్స్ నేపథ్యంలో సహకారం




2లో

ఢిల్లీ: భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఒక శక్తిమంతమైన వారధిగా పనిచేస్తున్నాయని, ఇరు దేశాల ప్రజలను బలంగా కలుపుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

## ఎప్పుడూ అనుములే కాదు.. అన్నారం కూడా పట్టించుకోండి: కేటీఆర్

- ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కక్షతో ప్రజలపై రుద్దుతున్న కరువు
- మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..
- మీ రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టొద్దు
- కన్నెపల్లి పంప్‌హౌస్‌పై ఒక్కనాడైనా సీఎం రేవంత్ రివ్యూ చేశారా?.
- ముఖ్యమంత్రికి దేవాదుల ఎక్కడుందో, నల్లమల్ల ఎక్కడుందో తెలియదు అంటూ ఎద్దేవా చేశారు




2లో

తెలంగాణభవన్: నీళ్లు లేక రాష్ట్రంలో రైతులు ఏడుస్తుంటే.. నీళ్లు పంపింగ్ చేయకుండా రేవంత్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. సీఎం రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కక్షతో ప్రజలపై రుద్దుతున్న కరువు అని అన్నారు. ముఖ్యమంత్రికి దేవాదుల ఎక్కడుందో, నల్లమల్ల ఎక్కడుందో తెలియదు అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'మేడిగడ్డతో సంబంధం లేకుండానే కన్నెపల్లి నుంచి నీటిని విడుదల చేయవచ్చు. రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు. గోదావరి బేసిన్‌లో 77 శాతం నీళ్లు లేవు. సీఎం రేవంత్ రెడ్డి బేషజాలకు పోతున్నారు. మేము కన్నెపల్లికి పోగానే సీఎం రేవంత్ రెడ్డికి కోపం వచ్చింది. గేట్లు దించితే మేడిగడ్డ కొట్టుకుపోతుందని.. భద్రాచలం రాముడికి ముప్పు వస్తుందని అంటున్నారు. ఎల్‌నినో అంటూ రేవంత్ రెడ్డి తప్పించుకుంటున్నారు. సీఎం రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. సీఎం బండారం బయటపడింది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. రోజుకు 9 టీఎంసీల నీళ్లు కొందకు వృథాగా పోతున్నాయి. ఈ నీళ్లతో తెలంగాణలోని అన్ని రిజర్వాయర్లు నింపవచ్చు.

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

- ఏఐ యుద్ధాలు చేసినా గెలిచేది సైనికులేనన్న రాజ్‌నాథ్
- విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం
- సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం
- యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు
- 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్



2లో

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని మారుస్తున్నప్పటికీ, అంతిమంగా విజయాన్ని నిర్ణయించేది సంప్రదాయ సైనిక సామర్థ్యాలు, శిక్షణ పొందిన సైనికులు, దేశ సంకల్పమేనని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. నేడు విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' యుద్ధనౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అనంతరం ఆయన ప్రసంగించారు. భవిష్యత్ యుద్ధాలు ఏఐతో జరగవచ్చేమో గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని

## పక్కా వ్యూహాలతో రేవంత్ రెడ్డి వేగం పెంచారు: జగ్గారెడ్డి

### రేవంత్ తీసుకునే నిర్ణయాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్న జగ్గారెడ్డి



2

- వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయని వెల్లడి
- తాను ఎన్నికల బరి నుంచి తప్పుకుంటానని ఎక్కడి చెప్పలేదన్న జగ్గారెడ్డి

## రంగారెడ్డి జిల్లా హత్యలపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి.. కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



2లో

- షాబాద్, దైవాలగూడ ప్రాంతాల్లో ఆరుగురిని హత్య చేసిన రాజ్ కుమార్
- తనపై పోక్సో కేసు పెట్టి జైలుకు పంపించారని కక్ష
- బెయిల్ పై బయటకు వచ్చిన వెంటనే హత్యలు చేసిన వైనం

## బ్రాహ్మణికి మరో అరుదైన గౌరవం.. అర్ధాంగి విజయంపై గర్వంగా ఉందన్న లోకేశ్



2లో

- ఫార్చ్యూన్ ఇండియా '100 మంది ప్రభావశీల మహిళల' జాబితాలో నారా బ్రాహ్మణి
- హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆమె సేవలకు గుర్తింపు
- అడ్డంకులను చెరిపేస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలవాలన్న లోకేశ్
- కోడలి విజయంపై హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- తెలుగు ఆడబిడ్డలకు బ్రాహ్మణి స్ఫూర్తిగా నిలుస్తోందని చంద్రబాబు ప్రశంస

# ఆ హంతకుడికి జగన్‌కి దగ్గరి పోలికలు ఉన్నాయి

- వైసీపీకి రాజకీయ పార్టీ లక్షణాలు లేవన్న సీఎం చంద్రబాబు
- గొడ్డలి, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ ప్రధాన అస్త్రాలని విమర్శ
- కడప స్టీల్ ప్లాంట్ పేరుతో లక్షల కోట్ల సంపద ఆవిరైందని ఆరోపణ
- తెలంగాణ ఆరు హత్యల హంతకుడి మనస్తత్వానికి, జగన్ వైఖరికి దగ్గరి పోలికలున్నాయని వ్యాఖ్య
- సామాజిక మాధ్యమాల్లో ఫేక్ పోస్టుల కట్టడికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడి




2లో

అమరావతి: వైసీపీకి ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఏమాత్రం లేవని, అదొక గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గొడ్డలి, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ అస్త్రాలని, వారి చరిత్ర మొత్తం రక్త చరిత్రేనని విమర్శించారు. తెలంగాణలో ఆరుగురిని కిరాతకంగా హత్య చేసిన హంతకుడి మనస్తత్వానికి, జగన్ వైఖరికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు.

ఒక వ్యక్తి దాహానికి లక్షల కోట్ల సంపద ఆవిరి

గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. కడప స్టీల్ ప్లాంట్ పేరుతో ఒక వ్యక్తి అవినీతి దాహానికి లక్షల కోట్ల విలువైన సహజ సంపద ఆవిరైందని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పేరుతో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని దుయ్యబట్టారు. బ్రహ్మణీ స్టీల్స్‌కు కేటాయించిన భూములను ప్రభుత్వం ఇప్పటికే వెనక్కి తీసుకుందని, అయితే ఓబులాపురం మైనింగ్ అంశం ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు.

## హెలికాప్టర్ ఆపితే.. రైల్లో వస్తారు - జగన్ భీమవరం పర్యటనపై పేర్ని నాని



2

- జగన్ భీమవరం పర్యటనను కూటమి ప్రభుత్వం అడ్డుకోలేదన్న పేర్ని నాని
- హెలిప్యాడ్‌కు పర్మిషన్ ఇవ్వకపోతే జగన్ రైలు ఎక్కైనా వస్తారని వ్యాఖ్య
- ఆక్వా రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



# బలహీన ముఖ్యమంత్రిని కాదు

మొదటి పేజి తరువాయి

ఆయన ఎవరిపేరును ప్రస్తావించకపోయినా, ఆమ్ జనతా ఉన్నయన్ పార్టీ (ఏజేయూపీ) అధ్యక్షుడు, ఎమ్మెల్యే హుమాయున్ కబీర్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కొద్దిరోజుల క్రితం హుమాయున్ కబీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు సీఎం సువేందు తాజాగా వార్నింగ్ ఇచ్చారు. "మమతా బెనర్జీలా నేను బలహీనమైన లేదా పిరికివాడైన ముఖ్యమంత్రిని కాదు. ప్రజాప్రతినిధులు బాధ్యతారహితంగా మాట్లాడితే సహించను. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ మాటలు మాట్లాడాలని స్థానిక ఎమ్మెల్యేకు సూచించాను" అని సువేందు అధికారి అన్నారు. రెజీనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉప ఎన్నిక జరగనుంది ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ఇంకా ప్రకటించకపోయినా, వచ్చే 30 నుంచి 45 రోజుల్లో ఉప ఎన్నిక నిర్వహించే అవకాశముందన్నారు.

విభజన రాజకీయాలు వద్దు

రెజీనగర్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని సువేందు అధికారి హామీ ఇచ్చారు. "ఇక్కడ ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న హిందూ-ముస్లిం రాజకీయాలకు బదులుగా ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తాం" అని చెప్పారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని గత తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపైనా సువేందు అధికారి విమర్శలు గుప్పించారు. సీఏఏ-ఎన్ఆర్సీ, వక్ఫ్ చట్టం వంటి అంశాలపై జరిగిన ఆందోళనల పేరుతో హింస చెలరేగిందని, దాని వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ఉప ఎన్నికల ముందు ప్రజలను విభజించేలా హుమాయున్ కబీర్ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

నందిగ్రామ్‌లోనూ ఉప ఎన్నిక

రెజీనగర్ స్థానాన్ని కబీర్ ఖాళీ చేయడంతో అక్కడ ఆయన కుమారుడు పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కబీర్ నౌదా నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కాగా, రెజీనగర్‌తో పాటు నందిగ్రామ్ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక జరగనుంది. సీఎం సువేందు అధికారి నందిగ్రామ్ స్థానాన్ని ఖాళీ చేసి, భవానీపూర్ నియోజకవర్గాన్ని కొనసాగించాలని నిర్ణయించడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది.ు

## వియత్నాంలో ఘోర ప్రమాదం.. ఏపీ, తెలంగాణ వాసులతో వెళుతున్న బోట్ మునక... 15 మంది మృతి

ఢిల్లీ: వియత్నాంలో భారత పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక స్పీడ్ బోట్ సముద్రంలో బోల్తా పడి మునిగిపోయింది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘోర ప్రమాదంలో కనీసం 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ప్రతికూల వాతావరణం పరిస్థితుల కారణంగానే ఈ దుర్ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఓషన్ పెరల్ ఐలాండ్ కంపెనీకి చెందిన 'ఏజీ-26751' అనే పర్యాటక స్పీడ్ బోటులో భారత పర్యాటకులు సిబ్బందితో కలిసి విహారయాత్రకు వెళ్లారు. ఫు క్వాక్ దీవి సమీపంలోని హోన్ మే రుట్ న్గోయి ప్రాంతంలో ప్రయాణిస్తున్న సమయంలో, బలమైన గాలులు మరియు అలల ఉద్ధృతికి పడవ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానిక అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 21 మందిని రక్షించగా, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఒక మొబైల్ కంపెనీ తరఫున సుమారు 250 మంది డిస్ట్రిబ్యూటర్లు వియత్నాం పర్యటనకు వెళ్లారు. వీరిలో ఆంధ్రప్రదేశ్?కు చెందిన వారు 35 మంది, తెలంగాణకు చెందిన వారు 40 మంది ఉన్నారు. మృతుల్లో మచిలీపట్నంకు చెందిన డిస్ట్రిబ్యూటర్ గిల్లి కిశోర్ భార్య జయశ్రీ, కడపకు చెందిన ముడియం శ్రీధర్ ఉన్నట్లు గుర్తించారు. గిల్లి కిశోర్ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు సమాచారం. కడపకు చెందిన నయీమ్ అనే డిస్ట్రిబ్యూటర్ ఆ బోటు ఎక్కకపోవడంతో తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మొత్తం ఐదు బోట్లలో పర్యాటకులు విహారానికి వెళ్లగా, అందులో ఒక బోటు ప్రమాదానికి గురైంది. ఈ విషాద ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం తక్షణమే స్పందించింది. ప్రమాదాన్ని ధ్రువీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన కార్యాలయం, సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొంది. బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు హో చి మిన్ సిటీ, హనోయ్‌లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను (084 36 281 7930, 084 91 552 37 14, 084 33 452 0414, 084 91 308 9165) కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.

## కేరళలో అనస్థీషియా వికటించి 18 నెలల బాలుడి మృతి

మొదటి పేజి తరువాయి

వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మరణించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా, పోలీసులు సంబంధిత అనస్థటిస్ట్‌పై కేసు నమోదు చేశారు. కన్నూర్ జిల్లాకు చెందిన సూరజ్, విజిత దంపతుల ఏకైక కుమారుడు దేవాన్ష్ శౌర్య (18 నెలలు) జూలై 5న ఇంట్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటంతో పెదవికి గాయమైంది. చికిత్స నిమిత్తం తల్లిదండ్రులు బాబును పయ్యన్నూర్‌లోని బేబీ మెమోరియల్ ఆసుపత్రికి తరలించారు. గాయానికి కుట్లు వేయాల్సి ఉంటుందని, అందుకు అనస్థీషియా ఇవ్వాలని వైద్యులు సూచించారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, అనస్థీషియా ఇచ్చిన కొద్దిసేపటికే బాబు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం అదే యాజమాన్యానికి చెందిన కన్నూర్ బ్రాంచ్‌కు బాలుడిని తరలించారు. అక్కడ ఐదు రోజుల పాటు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ జూలై 10 రాత్రి బాలుడు మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల అధిక మోతాదులో మత్తుమందు ఇవ్వడంతోనే తమ బిడ్డ మెదడు దెబ్బతిని చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బంధువు కె. రాజీవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పయ్యన్నూర్ పోలీసులు అనస్థటిస్ట్ డాక్టర్ అంజలి పొదువల్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 125 కింద కేసు నమోదు చేశారు. అయితే, ఈ ఆరోపణలను బేబీ మెమోరియల్ ఆసుపత్రి యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. అనస్థీషియా ఇచ్చిన వెంటనే బాలుడికి అనూహ్యంగా గుండెపోటు వచ్చిందని, వెంటనే వెంటిలేటర్ సపోర్ట్‌తో అత్యవసర చికిత్స అందించామని వివరించింది. వైద్యపరంగా అన్ని ప్రమాణిక నిబంధనలను పాటించామని, అయినప్పటికీ ఇటువంటి దురదృష్టకర సంఘటన చోటుచేసుకోవడం బాధాకరమని యాజమాన్యం ఓ ప్రకటనలో పేర్కొంది.

## ఎప్పుడూ అనుములే కాదు.. అన్నారం కూడా పట్టించుకోండి: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

ఈ నీళ్లతో తెలంగాణలోని అన్ని రిజర్వాయర్లు నింపవచ్చు. గేట్లు తెరిస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుందని రేవంత్ అంటున్నారు. రేవంత్‌కు ప్రాజెక్టులపై అవగాహన తెచ్చుకోవాలి. గతంలో భారీ వరద వచ్చినా మేడిగడ్డ తట్టుకుని నిలబడింది. అన్నారం, సుందిళ్లకు కూడా ఎలాంటి నష్టం జరగలేదు. నీళ్లు లేక రాష్ట్రంలో రైతులు ఏడుస్తుంటే.. నీళ్లు పంపింగ్ చేయకుండా రేవంత్ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కక్షతో ప్రజలపై రుద్దుతున్న కరువు. వరదను తట్టుకని మేడిగడ్డ.. మేటిగడ్డగా నిలబడింది.కాళేశ్వరంపై బురద చల్లేందుకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. కాళేశ్వరంపై రేవంత్ అజ్ఞాన ప్రదర్శన చేశాడు. మాపై కక్ష ఉంటే కేసులు.. కానీ, రైతులను పగబట్టకు. మీ రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టొద్దు. ఏ ముఖ్యమంత్రి అయినా రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడాలి. కానీ, మన సీఎం మాత్రం సొంత రాష్ట్ర ప్రయోజనాలనే ఫణంగా పెడుతున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌పై ఒక్కనాడైనా సీఎం రేవంత్ రివ్యూ చేశారా?. ముఖ్యమంత్రికి దేవాదుల ఎక్కడుందో, నల్లమల్ల ఎక్కడుందో తెలియదు. ఎప్పుడు అనుముల గురించే కాదు.. అన్నారం గురించి కూడా పట్టించుకోండి' అంటూ కామెంట్స్ చేశారు.

## పక్కా వ్యూహాలతో రేవంత్ రెడ్డి వేగం పెంచారు: జగ్గారెడ్డి



హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా వ్యూహాలతో వేగం పెంచారని, ఆయన నిర్ణయాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో చురుగ్గా లేని ప్రజాప్రతినిధులను ముఖ్యమంత్రి ఇప్పటికే అప్రమత్తం చేశారన్నారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరేసేలా 117 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. తన రాజకీయ భవిష్యత్తు, సంగారెడ్డి నియోజకవర్గంపై వస్తున్న ప్రచారానికి జగ్గారెడ్డి గట్టిగా జవాబిచ్చారు. తాను కేవలం సంగారెడ్డి నుంచి పోటీ చేయనని మాత్రమే అన్నానని, అంతేకానీ ఎన్నికల బరి నుంచే తప్పుకుంటానని ఎక్కడా చెప్పలేదన్నారు. భవిష్యత్తులో సంగారెడ్డి స్థానం మహిళలకు కేటాయించినా, లేదా సాధారణ స్థానంగా ఉన్నా సరే.. అక్కడ నుంచి తన అర్ధాంగి నిర్మలనే అభ్యర్థిగా బరిలో ఉంటారని స్పష్టం చేశారు. విపక్షాల విమర్శలు, సర్వేలను చూసి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇదే క్రమంలో సొంత పార్టీ నేతలకు కూడా జగ్గారెడ్డి హితవు పలికారు. గతంలో కేసీఆర్ మొదటిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎమ్మెల్యేల పనితీరుపై ఇలాంటి సర్వేలే వచ్చాయని గుర్తుచేశారు. రాజకీయాల్లో ఎవరూ ఎప్పటికీ శాశ్వత వీరులు కారని, తామే గొప్ప అనుకుంటే సాగదన్నారు. ముఖ్యమంత్రి హెచ్చరించిన తర్వాత కూడా తీరు మార్చుకోని ప్రజాప్రతినిధులకు వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలో లేదో ముఖ్యమంత్రి, పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.


## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య శతాబ్దపు క్రీడా సంబంధాలు: ప్రధాని మోదీ




ఢిల్లీ: భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఒక శక్తిమంతమైన వారధిగా పనిచేస్తున్నాయని, ఇరు దేశాల ప్రజలను బలంగా కలుపుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో కలిసి ఆక్లాండ్‌లో జరిగిన 'స్పోర్టింగ్ షోకేస్' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన ద్వారా మోదీ తన క్రీడా దౌత్యానికి మరింత పదునుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. "భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఎల్లప్పుడూ బలమైన వారధిగా నిలిచాయి. ఈ ఏడాదితో మన మధ్య క్రీడా సంబంధాలు ఏర్పడి ఒక శతాబ్దం పూర్తవుతోంది. ఆక్లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో కలిసి నేను పాల్గొన్న స్పోర్టింగ్ షోకేస్‌లో అత్యాధునిక క్రీడా ఆవిష్కరణలను చూశాను. టెక్నాలజీ, సృజనాత్మకత క్రీడల భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుతున్నాయో, మన రెండు దేశాలను మరింత దగ్గరికి ఎలా చేరుస్తున్నాయో చూడటం అద్భుతంగా ఉంది" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడా భాగస్వామ్యాలను బలోపేతం చేయాలనే తన విస్తృత ప్రయత్నాల్లో భాగంగానే ప్రధాని మోదీ ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కొన్ని రోజుల క్రితమే ఆయన ఆస్ట్రేలియా పర్యటనలోనూ ఇదే తరహాలో క్రీడా సంబంధాలపై దృష్టి సారించారు. మెల్‌బోర్న్‌లోని చారిత్రక క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరిగిన భారత్-ఆస్ట్రేలియా క్రీడా సంబంధాల వేడుకలో మోదీ పాల్గొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, విక్టోరియా ప్రీమియర్ జెసింటా అలన్‌తో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అక్కడ క్రికెట్, కబడ్డీ, ఆస్ట్రేలియన్ రూల్స్ ఫుట్‌బాల్ ఆడుతున్న యువ క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా క్రీడా దిగ్గజాలైన స్టీవ్ వా, లీసా స్థలేకర్ వంటి వారు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ కలిసి 'భారత్-ఆస్ట్రేలియా క్రీడా సహకార రోడ్‌మ్యాప్'ను ప్రారంభించారు. ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో క్రీడలు, సాంస్కృతిక మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలు కీలక స్తంభాలని ఈ రోడ్‌మ్యాప్ నొక్కి చెబుతోంది. భవిష్యత్ దశాబ్దంలో క్రీడా రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలున్నాయని మోదీ అన్నారు. భారత్ 2030లో కామన్వెల్త్ క్రీడలకు, ఆస్ట్రేలియా 2032లో బ్రిస్బేన్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో క్రీడలు, సంబంధిత పరిశ్రమలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచుకోవడానికి ఇది ఒక సహజమైన అవకాశమని ఆయన వివరించారు. ఇదే సమయంలో ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టుకు మోదీ అభినందనలు తెలిపారు. క్రీడా నైపుణ్యం, యువత భాగస్వామ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో కలిసి పనిచేయడానికి గొప్ప అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

మొదటి పేజి తరువాయి



భవిష్యత్ యుద్ధాలు ఏఐతో జరగవచ్చేమో గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "నూతన సాంకేతికతలు యుద్ధ స్వభావాన్ని మార్చిన మాట వాస్తవమే. కానీ, సంప్రదాయ యుద్ధ సామర్థ్యాల ప్రాధాన్యతను అవి ఏమాత్రం తగ్గించలేదు. యుద్ధం ప్రాథమిక సూత్రాలను నెరవేర్చడానికి బలమైన సంప్రదాయ సామర్థ్యాలు నేటికీ ఎంతో అవసరం. కేవలం కొత్త టెక్నాలజీపై ఆకర్షణతో సంప్రదాయ సైనిక శక్తిని నిర్లక్ష్యం చేసిన దేశాలు భారీ మూల్యం చెల్లించుకున్నాయని చరిత్ర మనకు గుర్తుచేస్తోంది" అని వివరించారు. నూతన టెక్నాలజీ, సంప్రదాయ వేదికలు ఒకదానికొకటి పోటీ కాదని, అవి పరస్పర పూరకాలు అని రక్షణ మంత్రి తెలిపారు. "ఒక సంప్రదాయ వేదిక కొత్త టెక్నాలజీ లేకుండా బలహీనపడుతుంది, అదే సమయంలో టెక్నాలజీకి ఒక వేదిక అవసరం. అందుకే, రెండు రంగాల్లోనూ రాణిస్తూ, వాటి మధ్య సమతుల్యం పాటించాలనేది భారత విధానం. భవిష్యత్ సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతూనే, మన సంప్రదాయ సామర్థ్యాలను నిరంతరం పదునుపెట్టుకుంటాం. ఐఎన్ఎస్ మహేంద్రగిరి ఈ సంకల్పానికి, నిబద్ధతకు ప్రతీక" అని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి సైనిక చర్యలు.. సంప్రదాయ, ఆధునిక సామర్థ్యాలను సమర్థవంతంగా మేళవించగల భారత శక్తిని నిరూపించాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. ఆత్మరక్షణకే కాకుండా అవసరమైనప్పుడు శత్రువుపై నిర్ణయాత్మకమైన దెబ్బకొట్టి, వారిని పూర్తిగా నిర్మూలించగల సత్తా భారత్‌కు ఉందని ఈ ఆపరేషన్ రుజువు చేసిందని పేర్కొన్నారు. యుద్ధనౌకల నిర్మాణం కేవలం నౌకాదళాన్ని బలోపేతం చేయడమే కాదని, అది దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తినిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. "ఒక యుద్ధనౌక నిర్మాణం అంటే ఒక పరిశ్రమల వ్యవస్థను నిర్మించడమే. ఉక్కు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్, లాజిస్టిక్స్ వంటి ఎన్నో రంగాలను ఇది ముందుకు నడిపిస్తుంది. దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది, కొత్త టెక్నాలజీలు అభివృద్ధి చెందుతాయి, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది" అని తెలిపారు. భారత్‌ను నౌకా నిర్మాణ రంగంలో గ్లోబల్ హబ్‌గా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'పై వేగంగా పనిచేస్తున్నామని చెప్పారు. మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్, షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీమ్ వంటి పథకాల ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# ఆ హంతకుడికి జగన్‌కి దగ్గరి పోలికలు ఉన్నాయి

మొదటి పేజి తరువాయి



బ్రహ్మణీ స్టీల్స్‌కు కేటాయించిన భూములను ప్రభుత్వం ఇప్పటికే వెనక్కి తీసుకుందని, అయితే ఓబులాపురం మైనింగ్ అంశం ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. జగన్, ఆయన కుటుంబం వల్ల ఎందరో ఐఏఎస్ అధికారులు బలయ్యారని, ఎంతోమంది వ్యాపారవేత్తలు సర్వనాశనమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా పెట్టుబడులు పెట్టేవారిని బెదిరించి, పరిశ్రమలను తరిమేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే భయంతోనే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని అన్నారు.

హిట్, రన్ అండ్ ఎస్కేప్ వారి నైజం

వైసీపీ నైజాన్ని చంద్రబాబు 'హిట్, రన్ అండ్ ఎస్కేప్'గా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏదో ఒక విధ్వంసం సృష్టించి, పక్క రాష్ట్రంలోని బెంగళూరులో తలదాచుకోవడం వారికి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని, నేతలను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియాను వ్యక్తిత్వ హననాలకు, మహిళలను బ్లాక్ మెయిల్ చేయడానికి వాడుకుంటున్నారని, ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఫేక్ పోస్టులను కట్టడి చేసేందుకు ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుపై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. సొంత ప్రయోజనాల కోసం రైతుల భూములను 22ఏ జాబితాలో పెట్టి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరిస్తోందని హామీ ఇచ్చారు.

ఆ హంతకుడికి, జగన్‌కు దగ్గరి పోలికలు

ఈ సందర్భంగా తెలంగాణలో జరిగిన ఓ దారుణ ఘటనను ప్రస్తావిస్తూ చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో ఓ వ్యక్తి తనపై పోక్సో కేసు పెట్టిందన్న కక్షతో బాధితురాలితో పాటు ఆమె కుటుంబాన్ని, తనకు సహకరించలేదని సొంత కుటుంబాన్ని కూడా కిరాతకంగా హత్య చేశాడు. అటువంటి సైకో మనస్తత్వానికీ, సొంత బాబాయిని చంపడం, కన్నతల్లి, చెల్లి విషయంలో జగన్ ప్రవర్తించిన తీరుకూ చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి" అని అన్నారు. వైసీపీ నేర ప్రవృత్తిని, దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరచాల్సిన బాధ్యత మీడియాపై ఉందని సూచించారు. భోగాపురం విమానాశ్రయం, పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తికావస్తుండటంతో గొడ్డలి పార్టీలో టెన్షన్ మొదలైందని చంద్రబాబు పేర్కొన్నారు.

## రంగారెడ్డి జిల్లా హత్యలపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి.. కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం




హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్, దైవాలగూడ ప్రాంతాల్లో జరిగిన ఘోర హత్యల ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి, ఘటన వివరాలు తెలియగానే సంబంధిత పోలీస్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి సమాచారం సేకరించారు. నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు తక్షణం సహాయం అందించాలని, మానసిక-సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సూచించారు.మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని సీతక్క హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. కేసు వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన దారుణ హత్యల వెనుక పోక్సో కేసు కక్ష ఉందని పోలీసు దర్యాప్తు వెల్లడైంది. నిందితుడు రాజ్‌కుమార్ (28) తనపై పోక్సో కేసు నమోదు చేసి జైలు పంపిన బాలిక, ఆమె తల్లి, నానమ్మను కత్తితో నరికి చంపాడు. అనంతరం తన భార్య సరిత (పార్వతి సరిత), 3 ఏళ్ల కుమార్తె, 2 ఏళ్ల కుమారుడిని కూడా కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘోర ఉదంతంలో మొత్తం ఆరుగురు మృతి చెందారు. గత మే 16న బాలికను వేధించాడని ఆమె తల్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి మే 26న రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. శుక్రవారం బెయిల్‌పై విడుదలైన వెంటనే ఈ దారుణం చేశాడని పోలీసులు తెలిపారు.

## హెలికాప్టర్ ఆపితే.. రైల్లో వస్తారు - జగన్ భీమవరం పర్యటనపై పేర్ని నాని



అమరావతి: ఆక్వా రైతుల సమస్యలపై వైసీపీ అధినేత జగన్ చేపట్టబోయే భీమవరం పర్యటనను కూటమి ప్రభుత్వం ఏ రకంగానూ అడ్డుకోలేదని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. ఒకవేళ హెలిప్యాడ్‌కు పర్మిషన్ ఇవ్వకపోతే.. జగన్ రైలు ఎక్కైనా సరే భీమవరం వచ్చి రైతులను కలుస్తారని తేల్చిచెప్పారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలోని బువ్వనపల్లిలో ఈరోజు జరిగిన ఆక్వా రైతుల ఆత్మీయ సమావేశంలో పేర్ని నాని పాల్గొని మాట్లాడారు.న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఆక్వా రైతాంగం తీవ్రమైన కష్టాల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్ని నాని మండిపడ్డారు. ఆక్వా మేత ధరలు ఆకాశాన్నంటుతున్నా వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. మేత కంపెనీల యాజమాన్యాలు, పాలకులు చేతులు కలపడం వల్లే పెట్టుబడి వ్యయం పెరిగిపోయి రైతులు భారీ నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆరోపించారు. ఆక్వా రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు జులై 15వ తేదీన జగన్ భీమవరం రావడం ఖాయమైందని పేర్ని నాని వెల్లడించారు. ఈ పర్యటనను ఫ్లాప్ చేయడానికి లేదా అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, కుతంత్రాలు చేసినా జగన్ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. "కూటమి ప్రభుత్వం హెలిప్యాడ్‌కు అనుమతులు నిరాకరిస్తే నిరాకరించుకోవచ్చు. జగన్ అవసరమైతే సామాన్యుడిలా రైల్లో ప్రయాణించి అయినా సరే ఇక్కడికి చేరుకుంటారు. రైతులను కలిసి వారి సమస్యలపై ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడుతారు" అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని, లేదంటే ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## బ్రాహ్మణికి మరో అరుదైన గౌరవం.. అర్ధాంగి విజయంపై గర్వంగా ఉందన్న లోకేశ్




అమరావతి: హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, యువ పారిశ్రామికవేత్త నారా బ్రాహ్మణి మరో అరుదైన జాతీయ స్థాయి గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ ఫార్చ్యూన్ ఇండియా ఏటా ప్రకటించే '100 మోస్ట్ ఇన్ఫ్లుయెన్షియల్ ఉమెన్' (100 మంది అత్యంత ప్రభావశీల మహిళలు) 2026 జాబితాలో ఆమెకు చోటు దక్కింది. వ్యాపారం, పరిశ్రమలు, నాయకత్వం, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేషమైన కృషి చేసి, తమదైన ముద్ర వేసిన మహిళలకు ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో స్థానం కల్పిస్తారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను విజయపథంలో నడిపిస్తున్నందుకు గాను బ్రాహ్మణి ఈ గుర్తింపును పొందారు. ముఖ్యంగా, సంస్థ ప్రస్థానంలో రైతులతో బలమైన నమ్మకాన్ని నిర్మించుకోవడం, డెయిరీ రంగంలో నూతన ఆవిష్కరణలు తీసుకురావడం, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడంలో ఆమె చూపుతున్న చొరవ, నాయకత్వ పటిమకు గుర్తింపుగా ఈ జాబితాలో స్థానం కల్పించారు. ఈ విజయం పట్ల ఆమె భర్త, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. "ఫార్చ్యూన్ ఇండియా 100 మంది ప్రభావశీల మహిళల జాబితాలో బ్రాహ్మణి చోటు సంపాదించడం ఎంతో గర్వంగా ఉంది. ఇలాగే ముందుకు సాగుతూ మరెన్నో విజయాలు సాధించాలి. అడ్డంకులను చెరిపేస్తూ మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలి" అంటూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా తన కోడలు సాధించిన ఈ ఘనతపై ప్రత్యేకంగా స్పందించి ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఓ పోస్ట్ చేశారు. "ఫార్చ్యూన్ ఇండియా 100 మంది శక్తిమంతమైన మహిళల జాబితాలో గుర్తింపు పొందిన బ్రాహ్మణికి హృదయపూర్వక అభినందనలు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు ఆమె నాయకత్వ పటిమ, అంకితభావం, నిబద్ధతకు నిదర్శనం" అని పేర్కొన్నారు. అంతేకాకుండా "ఆమె మా కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తూనే, ఎందరో యువతులకు, ముఖ్యంగా మన తెలుగు ఆడబిడ్డలకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా స్ఫూర్తినిస్తోంది. భవిష్యత్తులో ఆమె మరిన్ని మైలురాళ్లను అధిగమించి, అన్ని ప్రయత్నాల్లోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని చంద్రబాబు తన పోస్టులో తెలిపారు.

## పోక్సో కేసులకు తెలంగాణ అడ్డాగా మారింది



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో పోక్సో కేసు కక్షతో... ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తాజాగా, ఈ కేసు బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, పటోళ్ల కార్తీక్ రెడ్డి వంటి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చేవెళ్ల, శంకర్‌పల్లి ప్రాంతాల్లో ఈ అరెస్టులు జరిగాయి. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రం పోక్సో కేసులకు అడ్డాగా మారిందని మండిపడ్డారు. ప్రభుత్వం నిందితుడిని అరెస్టు చేయకుండా బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తోందని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. నిందితుడు ఇంకా పరారీలో ఉండటం దారుణమని అన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, బాధ్యులైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## సంఘ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి .

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్‌నార్కెట్‌పల్లి మండలం బ్రహ్మణవెల్లంల గ్రామానికి చెందిన చెరుపల్లి రఘుపతి పద్మశాలి సంఘం సహకార సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం సంఘ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మీడియా సమావేశంలో కామెంట్స్..



లోకల్ గైడ్. ఖమ్మంవ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననమే సీఎం రేవంత్ ఎజెండా రోడ్డు ప్రమాదంలో జరిగిన దుర్ఘటన ఘటనలో నేను నా కన్ను కోల్పోయాను గతంలోనూ సీఎం రేవంత్ ఇలాగే కించపరిచారు హామీలను నెరవేర్చేందుకు మీకు ఏ అంగ వైకల్యం అడ్డు వచ్చిందిముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారునాకు ఉన్న ఒక్క కన్ను తోనే ఎంత గొప్పగా పని చేశానో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసు మంత్రిగా నేను ఒక్క కంటితో చేసిన పని ఇప్పుడు ఉన్న ముగ్గురు మంత్రులు 6 కళ్లతో ఏం చేశారు నా మీద సీఎం, మంత్రులకు ఉన్న కక్ష తీర్చుకుంటారువిషయ పరిజ్ఞానం లేక ముఖ్యమంత్రి స్థాయి మరిచి కన్ను లేదని పన్ను లేదని దిగజారి మాట్లాడుతున్నారుసీతారామ ప్రాజెక్టు కోసం కృషి చేశాను.. వ్యక్తిగత విమర్శలతో తాత్కాలికంగా సంతృప్తి పడతారు కానీ ఎల్లకాలం ఉండదు ఇచ్చిన హామీలు అమలు చేయక డొంకతిరుగుడు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు రైతు భరోసా ను మూడు సీజన్లు ఎగవేశారు దాంతో పాటు 420 హామీల్లో ఏదీ సరిగ్గా అమలు చేయలేదుమీరు విమర్శించిన నా ఒంటి కన్నుతో గోదావరి వరదలను పకడ్బందీగా సమీక్షించాఎల్ నినో ప్రభావం ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు కాళేశ్వరంలో నీరు పారుతుందని వాస్తవం.. నీరు వదలకుండా రైతులను నిండా ముంచుతున్నారు కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకి శ్రీకారం చుడితే నేనే తెచ్చానని మంత్రి తుమ్మల చెప్పుకుంటున్నారు సీతారామ ప్రాజెక్టు కోసం 9 వేల కోట్లు ఖర్చు చేశాం మీరు ఖర్చు చేసింది పెద్దగా ఏం లేదుమీరు నెత్తిన చల్లుకుని నీళ్లు కేసీఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టు కృషి వల్లనేగోదావరిని కృష్ణా నదిలో కలపాలని ఏ నాయకుడు కృషి చేయలేదు.. కేసీఆర్ ఒక్కరే దానికి శ్రీకారం చుట్టారునీళ్లు దిగువకు పోతుంటే ఏపీ లో పట్టిసీమ ద్వారా చంద్రబాబు నీళ్లు ఎత్తి పోసుకుంటున్నారు రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రయోజనాల పట్ల కనీస చిత్తశుద్ధి లేదు

## కాంగ్రెస్ సర్కార్ "రైతు ఆశీర్వాద సభ" ఒక పచ్చి అబద్ధాల సభ: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మండిపాటు.



లోకల్ గైడ్. ఖమ్మం.ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన "రైతు ఆశీర్వాద సభ" కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించే ఒక పచ్చి అబద్ధాల సభ అని, రైతులను ఆశీర్వదించడానికి కాదు, వారిని వంచించడానికి పెట్టిన సభ అని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ మంత్రులు వేదికపై చెప్పినవన్నీ ఒట్టి బూటకపు మాటలేనని ఆయన కొట్టిపారేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఓ ప్రకటనలో, ఈ విధంగా మాట్లాడారు, రైతు భరోసా, రుణ మాఫీ అంతా దగా -- మాట తప్పిన కాంగ్రెస్: "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతాంగాన్ని నట్టేట ముంచింది. ఎకరాకు రూ. 15,000 ఇస్తామని ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికి, ఇప్పుడు దాన్ని ఎగ్గొట్టేందుకు కుట్రలు చేస్తోంది. గత తొమ్మిది రోజుల్లో రూ. 7,491 కోట్లు ఇచ్చామంటూ రేవంత్ రెడ్డి గారు చెబుతున్న లెక్కలన్నీ కాగితాలకే పరిమితం. క్షేత్రస్థాయిలో ఏ ఒక్క రైతు పూర్తిస్థాయిలో లబ్ధి పొందలేదు. బ్యాంకుల్లో వేల కోట్ల రుణ మాఫీ చేశామని చెబుతున్నా, రేషన్ కార్డులు, ఆధార్ కార్డుల సాకుతో సగానికి పైగా రైతులను రుణ మాఫీకి దూరం చేశారు. కేసీఆర్ గారి హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో పడ్డ 'రైతు బంధు' నిధులను నిలిపివేసి, రైతులను భిక్షగాళ్లలా మార్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదే."అస్తవ్యస్తమైన విద్యుత్, రెవెన్యూ వ్యవస్థలు: "కేసీఆర్ గారి పదేళ్ల సువర్ణ పాలనలో తెలంగాణ రైతాంగం 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను కళ్లారా చూసింది. రాత్రిపూట బావుల వద్దకు వెళ్లే తిప్పలు తప్పాయి. కానీ ఈ కాంగ్రెస్ 11 నెలల తుగ్లక్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అంధకారం నెలకొంది. లో-వోల్టేజ్ సమస్యలతో మోటర్లు కాలిపోతున్నాయి. ఇక ధరణి పోర్టల్‌ను రద్దు చేసి 'భూమాత' పేరుతో కాంగ్రెస్ తెస్తున్న మార్పులు కేవలం భూ కబ్జాలకు, పైరవీకారులకు దారులు వేయడానికే. ఈ-పాస్‌బుక్కుల పేరుతో సామాన్య రైతులను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారు."కాళేశ్వరం, మేడిగడ్డపై కుట్రపూరిత రాజకీయం: "తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు వారి అజ్ఞానానికి నిదర్శనం. స్వల్ప సాంకేతిక లోపంతో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగితే, దాన్ని బాగు చేసి రైతులకు నీరివ్వడం చేతగాక, కాంగ్రెస్ ప్రభుత్వం పగటి రాజకీయాలు చేస్తోంది. వరద నీటిని సముద్రం పాలు చేస్తూ, ప్రాజెక్టును ఎండబెట్టి రైతులను కరువులోకి నెడుతున్నారు. కేసీఆర్ గారు కాళేశ్వరం కట్టబట్టే పదేళ్లపాటు తెలంగాణలో కోటి ఎకరాల మాగాణం సాధ్యమైంది. రైతులు పండించిన ప్రతి గింజా కేసీఆర్ గారి విజన్ వల్లే సాధ్యమైంది తప్ప, ఈ కాంగ్రెస్ చేతకానితనం వల్ల కాదుఅహంకారం కాంగ్రెస్ నేతలదే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం:కేసీఆర్ గారి ఫామ్‌హౌస్ గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి, తాము సెక్రటేరియట్‌ను వదిలి కేవలం ఢిల్లీ చుట్టూ మోకరిల్లుతున్న విషయాన్ని మరువరాదు. అప్పుల కుప్ప అంటూ తెలంగాణపై విషం చిమ్ముతూ, మరోవైపు ఆరు గ్యారంటీలను అటకెక్కించారు. ఖమ్మం గడ్డ ఎప్పుడూ మోసాన్ని సహించదు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి, వారి మోసపూరిత వాగ్దానాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం మరియు ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడం ఖాయం. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి పోరాడుతుంది." అని అన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 11 (లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ లు కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, జ్యూస్‌లు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు సంపూర్ణఆయురారోగ్యాలతో, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మెండే శంకరయ్య, మల్కా భాగ్యలక్ష్మి,గుడ్ల వెంకటేష్,బండారి లత, ఉషణ అన్వేష్,ఎరవెల్లి అనిల్ రావు,వడ్లకొండ శశివర్ధన్ గౌడ్,వలససాయికిరణ్,దాసరి వెంకటేష్,నల్లవెల్లి శంకర్,వీరగోని కిరణ్ గౌడ్,దాసరి పూర్ణచందర్, నల్లవెల్లి బాలకృష్ణ, మనుపటి బాలకృష్ణ, ఆకుల లక్ష్మణ్, ఈర్ల ప్రశాంత్, పోచంపల్లి ఈశ్వర్, కట్టాగోని సాయి,కరెంగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అపత్బాంధవుడుగా..!బంధావుడుగా..! ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.



ములుగు జిల్లా, ఏటూరునాగారం లోకల్ గైడ్ :- మండలం పరిధిలోని 6వ వార్డుకు చెందిన జాడి మల్లయ్య గారు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. మల్లయ్య గారి మరణవార్త తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపింది. మృతుని కుటుంబం పడుతున్న ఇబ్బందులను గమనించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ గారి ద్వారా మల్లయ్య గారి దశ దిన కర్మ కార్యక్రమం కోసం ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఎల్లప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గడదాసు సునీల్ కుమార్ గారు, తెలంగాణ ఉద్యమకారుడు తుమ్మ మల్లారెడ్డి, ఎండి ఖాజా పాషా గారు, సప్పిడి రామ్ నరసయ్య, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, వార్డు మెంబర్ కొండాయి చిన్ని, గంప కిరణ్, పెద్దవైన బాలకృష్ణ, ముంజ రాజేందర్, గోగు నాగేశ్వరరావు, ఎస్.కె బాబా, రామటెంకి రాజకుమార్, ఉమ్మా గాని యాకయ్య, సరిత, జాడి సమ్మయ్య, జాడి మల్లేష్, గోగు రాజు, గోగు కొమురయ్య, జాడి సమ్మయ్య, జాడి సడవలి, జాడి దుర్గారావు, జనగం లక్ష్మయ్య, కందుకూరి మహేష్, జాడి సారయ్య, జాడి దుర్గారావు, జాడి నర్సింగారావు,మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీలో - మాధురి ఫంక్షన్ హాల్ లో



లోకల్ గైడ్. సత్తుపల్లి రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ ఆధ్వర్యంలో " ఉపాధ్యాయ సదస్సు" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న .....సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా



పాల్గొన్న స్వామి బోధమయానంద మహారాజ్ అధ్యక్షులు రామకృష్ణ మఠం మరియు స్వామి ఆనంద మహారాజ్ =×మీజు కరస్పాండెంట్ మరియు స్వామిస్వామి సితి కంటానంద మహారాజ్ ఉప కార్యదర్శి రామకృష్ణ మిషన్ గారు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రోహన బేగం కమల్ పాషా,సత్తుపల్లి వీజుూ రాజేశ్వరరావు,సత్తుపల్లి ాావీజ చైర్మన్ దోమ ఆనంద్, కార్యక్రమ నిర్వాహకులు, సత్తుపల్లి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం, ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ లు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సత్తుపల్లి ప్రముఖులు, మహిళలు,పాల్గొన్నారు

## జూలై 14లోపు 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 11(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి స్పష్టం చేశారు. శనివారం హనుమకొండ పట్టణం లోని గాంధీనగర్, అశోక్ కాలనీ, గోకుల్ నగర్, లష్కర్ సింగారం, లష్కర్ బజార్ తదితర ప్రాంతాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఎస్ఐఆర్ నమోదు ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో (బీఎల్‌ఓలు) మాట్లాడిన కలెక్టర్, ఫారముల స్వీకరణ, వాటి డిజిటలైజేషన్ పురోగతి, పెండింగ్ వివరాలను స్వయంగా పరిశీలించారు. లష్కర్ బజార్ పరిధిలో డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సంబంధిత బీఎల్‌ఓను మందలించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులను తప్పనిసరిగా పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 14వ తేదీ లోపు ఎస్ఐఆర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు అందిన దరఖాస్తులను అదే రోజు డిజిటలైజ్ చేసి పెండింగ్ లేకుండా చూడాలని, పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని సూచించారు. డిజిటలైజేషన్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా స్థాయి అధికారులు స్వయంగా సందర్శించి ప్రతిరోజూ సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, ఐకేపీ ఏపీఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, రిసోర్స్ పర్సన్ల సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత సిబ్బంది బీఎల్‌ఓలకు పూర్తిస్థాయిలో సహకరించి ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు ఓటు హక్కును కోల్పోకూడదని, ప్రతి ఒక్క అర్హత ఓటరిని గుర్తించి, వారి దరఖాస్తులను సకాలంలో స్వీకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయడం మనందరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. నేడు, రేపు (ఆదివారం) ప్రత్యేక కార్యాచరణతో అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డి ఏ లను మరియు పి ఆర్ సీ వెంటనే ప్రకటించాలి.

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిపెరుమాళ్ళ వెంకటేశం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నదని, గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న డీ ఏ లను ప్రకటించాలని, పి ఆర్ సి రిపోర్టులు తెప్పించుకొని 43% ఫిట్మెంట్ ప్రకటించాలని, హెల్త్ కార్డులను వెంటనే అందజేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో జనాభా పెరిగినందున విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా పాఠశాల సంఖ్య పెంచాలని అంతేకానీ పాఠశాలలను 4 వేలకు కుదిస్తామనడం సరైనది కాదని ఇలాంటి చర్యల వల్ల మధ్యతరగతి మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ముందు ఉన్నదని తెలుపుతూ ఉపాధ్యాయులు టీఎస్ యుటిఎఫ్ సంఘంలో సభ్యులుగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సిహెచ్ లక్ష్మీనారాయణ, నరేష్ ఉపాధ్యక్షులు యాస వెంకట్ రెడ్డి, దాసరి సంధ్యారాణి సీనియర్ నాయకులు పాలబిందల రాజశేఖర్, జి సురేందర్, ఎం నాగబాబు, యాదాద్రి తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి...

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




లోకల్ గైడ్. ఖమ్మంభూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వేనే కీలకంమార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలిరీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 60 చెల్లింపుసాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీని వేగవంతం చేయాలి ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందించాలిభూ రీ-సర్వే, ఇందిరమ్మ ఇండ్లు, సాదా బైనామా దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొంగులేటిఖమ్మంభూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది,పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూతొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూలి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూలి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూ రీ-సర్వే చేపట్టామని, నాలుగు యంత్రాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీ-సర్వేపై ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సర్వే అనంతరం నోటీసులు జారీ చేస్తుండగా ఇప్పటివరకు కుటుంబ వివాదాలు మినహా పెద్దగా అభ్యంతరాలు రాలేదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ జీవుల పాటల శిఖరం కామ్రేడ్ అరుణోదయనాగన్న కు విప్లవ జోహార్లు

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మండల కార్యదర్శి వై. ప్రకాష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్ , జులై 11 : మండలంలోని మాదారం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరుణోదయ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభ జరిపి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కారేపల్లిమండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ కళ కల కోసం కాదంటూ కళ ప్రజల కోసం అంటూ తాను నమ్మిన ఆశయాల సిద్ధాంతం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కష్టజీవులు కార్మిక కర్షక శ్రామికులు మారాలని వారి బాధలను గాధలను ప్రజలను నిత్యంపీడిస్తున్న పాలకవర్గాల కార్పొరేట్ శక్తుల దోపిడి విధానాలను ఎండగడుతూతన ఆటపాట కళారూపాలతో గత 50 సంవత్సరాల నుండి ప్రజలను చైతన్యపరిచి వేలాది మంది ప్రజలను విద్యార్థులను పోరాటాల వైపు నడిపించిన విప్లవ శిఖరం కామ్రేడ్ అరుణోదయ నాగన్న అని వారి ఆశయాల సాధన వెలుగులో మనమందరం కలిసి ప్రయాణం చేయాలని పిలుపునిస్తూఆలాగే ఈనెల 13వ తారీఖున ఉదయం 10 గంటలకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోనాగన్న స్వగ్రామమైన ఖమ్మం జిల్లా రాజారాం గ్రామంలో జరుగునున్న సంతాప బహిరంగ సభలో కవులు కళాకారులు యువకులు విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయల శ్రీనివాస్, కావేటి నాగేశ్వరరావు, గద్దం వెంకన్న , నరేష్ , ఎర్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

## జులై 14 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల బంద్.

### ఏ బి వి పి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జులై11(లోకల్ గైడ్ న్యూస్):జూనియర్ కళాశాల నుండి యూనివర్సిటీ స్థాయి వరకు అన్ని రకాల కళాశాలల బంద్ కు పిలుపు.. లక్షలాది మంది విద్యార్థులకు విద్యాప్రదాయిని అయిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వ కుట్ర...విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ,ఎస్టి, బీసీ, ఈ బి సి,విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలని,తద్వారా వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజిక ఉన్నతంగా నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపన్నుతున్నదని ఆయన తెలిపారు.ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏ బి వి పి ఆధ్వర్యంలో జూలై 14 న రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ"రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఇప్పటికే విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని,మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా,గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందని అన్నారు.ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని,బడ్జెట్ కాలేజీలు సైతం మూతపడుతున్నాయని, పాట్లకూలీ కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు.రీయింబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు.రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు.పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసన ఏ బి వి పి ఆధ్వర్యంలో జూలై 14 తేదీన నిర్వహించబోయే రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ ను విద్యార్థులు, తల్లిదండ్రులు,మేధావులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ మధూరి. సందీప్ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూపల్లి దీపక్, విభాగ్ కన్వీనర్ ఆరెపల్లి సుజిత్, జిల్లా కన్వీనర్ బిల్లా.కార్తీక్, స్టేట్ హాస్టల్స్ కన్వీనర్ వెల్పుల రాజ్ కుమార్, గుగులోత్.నవీన్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## మీకు పార్టీ అప్పగించిన ఈ బాధ్యతలు అంకితభావంతో నిబద్ధత తో నిర్వర్తించి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

**కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసి పార్టీ ని మరింత బలోపేతం చేయాలి. మీ నాయకత్వంలో నల్లగొండ జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాకు పూర్తి విశ్వాసం.డిసిసి అధ్యక్షులు పున్న కైలాస నేత .**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతనంగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, కార్యదర్శులకు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాస నేత హృదయపూర్వక అభినందనలు తెలిపారు . మీకు పార్టీ అప్పగించిన ఈ బాధ్యతలు అంకితభావంతో, నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరుకుంటున్నాను. మీ నాయకత్వంలో నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత శక్తివంతంగా ఎదిగి, ప్రజల విశ్వాసాన్ని మరింతగా చూరగొంటుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో కలిసి ముందుకు సాగుతూ పార్టీ విజయాలకు మీ వంతు కృషి అందించాలని ఆకాంక్షిస్తున్నాను. మీ అందరికీ విజయవంతమైన పదవీకాలం ఉండాలని కోరుకుంటూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు.

## రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మందకృష్ణ మాదిగ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాష్ట్ర రోడ్లు, భవనాలు ఽ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఉపాధ్యాయులుఉద్యమాలకు సిద్ధం కావాలి

### పి అర్ టి యు జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి పిలుపు




నారాయణపేట జూలై 11:ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలని పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం పి ఆర్ టియు టి ఎస్ నారాయణపేట మండల శాఖ అధ్యక్షులు ఎం రఘువీర్, మండల ప్రధాన కార్యదర్శి ఎం జనార్దన్ ల ఆధ్వర్యంలో నారాయణపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కోటకొండ, కొల్లంపల్లి, జాజాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తిరుమలాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు కోటకొండ,అమ్మిరెడ్డిపల్లి,కొల్లంపల్లి,జాజాపూర్ తదితర పాఠశాలలో పి ఆర్టియు టీఎస్ 2026- 2027 విద్యా సంవత్సరము సభ్యత్వ నమోదును కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా శాఖ అధ్యక్షులువై.జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము వెంటనే 51 శాతం ఫిట్మెంట్తో పీఆర్సిని అన్ని పెండింగ్ డి ఎ లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. నెలరోజుల్లోగా ప్రభుత్వము పిఆర్సి నివేదికను తెప్పించుకొని పీఆర్సిని అమలు చేయక పోతే ఉపాధ్యాయ లోకము ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.కేవలం జీతభత్యాల మీద ఆధారపడి నిరంతరం ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షిస్తున్న ఉపాధ్యాయులు అసహనమునకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము వారి అసహనాన్ని పరీక్షిస్తే ఉద్యమం మొదలవుతుందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఉద్యమరూపం దాల్చకముందే పి ఆర్ సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హెల్త్ కార్డుల విషయంలో ఉపాధ్యాయులు ఎలాంటి అపోహలకు వెళ్లకుండా ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రస్తుతం నాణ్యమైన వైద్యం అందేలా చర్య తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ లోని ఉపాధ్యాయులకు టెట్ ను ఆప్షన్లో కాకుండా ఆప్షన్లో నిర్వహించి క్వాలిఫై మార్కులను తగ్గించాలని కోరారు. మరో ముఖ్యంగా సర్వీసు రూల్స్ రూపొందించి మండల విద్యాశాఖ అధికారులు, జూనియర్ లెక్చరర్లు తదితర ప్రమోషన్లను అందజేయా లని అన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పై నారాయణ రెడ్డి, కే శ్రీనివాస్,జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు డాక్టర్ సునీత, భారతి,శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు,పవన్,నవీన్,వినయ్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం నారాయణ, తిరుపతి రెడ్డి,శివకుమార్, వెంకట చారి,మధుసూదన్,శిరీష,నిర్మల, విజయమ్మ బాల కృష్ణన్న, స్వేచాలత,పరిమళ తిమ్మప్ప,భాస్కర్,రజిని,రాములు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల అభివృద్ధికి కృషి చేయాలి

### కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ



నారాయణపేట జూలై 11:చేనేత కార్మికుల కు ఉపాధి అవకాశాలు పెంచి వారి అభివృద్ధికి కృషి చేయాలని నూతనంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని దూల్ పేట సిల్క్ సొసైటీ అధ్యక్షుడు బి. అంబాదాస్ కు కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ సూచించారు.అంబదాస్ సిల్క్ సొసైటీ అధ్యక్షుడు గా ఎన్నిక అయిన సందర్భంగా నందు నామాజీ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.అంబదాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## ప్రతి ఒక్కరు సర్ లో పాల్గొని ఓటును సురక్షితం చేసుకో వాలి

### బిజెపి మీడియా ఇంచార్జి కిరణ్



నారాయణపేట జులై 11: ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ప్రతి ఒక్కరు తమ ఓటును సురక్షితం చేసుకోవాలని నారాయణపేట జిల్లా బిజెపి మీడియా ఇంచార్జి కిరణ్ దగే సూచించారు.నారాయణపేట శనివారం జిల్లా కేంద్రంలోని 2వార్డ్ 162వ పోలింగ్ బూత్ పరిధిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించారు.రాష్ట్ర పార్టీ ఆదేశామేరకు ఓటర్లు తమ వివరాలను అందజేసేందుకు ఈనెల 24 వరకు గడువు ఉందని, దీనిపై ఎలాంటి అపోహలు కలగకుండా గడువుకు ముందే సంబంధిత బిఎల్ఓలు, యువత సంబంధిత ప్రజలకు సరైన అవగాహన కల్పించి ఎస్ఐఆర్ ప్రక్రియను వందశాతం విజయవంతం చేయాలని కోరారు.

## చేనేత సొసైటీ అధ్యక్షుడు వెంకటయ్య ను సన్మానించి న కాకర్ల



నారాయణపేట జూలై 11 నారాయణపేట పట్టణంలో చేనేత సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చింత వెంకటయ్యను శనివారం మాజీ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నారాయణమ్మ మాట్లాడు తూ నిరుపేద చేనేత కార్మిక సమస్యలపై ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ చేనేత కార్మికులను అభివృద్ధిలోకి తీసుకువచ్చేం దుకు వెంకటయ్య ఎంతో కృషి చేశారని అన్నారు. అంతేకాకుండా గతంలో చేనేత కార్మికుల అభివృద్ధి కోసం చేనేత సొసైటీలో ఎన్నో పదవులు పొందిన కూడా కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కార్మికులకు ఎలాంటి సమస్యలైనా పరిష్కరించే దిశగా ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. డిసిసి వైస్ చైర్మన్ గా పనిచేసిన సమయంలో కూడా చేనేత కార్మికుల కోసమే పోరాటం చేశారని అన్నారు. అలాంటి వ్యక్తిని మరోసారి గుర్తు చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు చింత వెంకటయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించినందుకు చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం నుండి కార్మికులకు వచ్చే సంక్షేమ పథకాలను అందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత కార్మిక సంఘం నాయకుడు కేకే చి నారాయణ, మాజీ కౌన్సిలర్ గురు లింగప్ప, పక్క వెంకట్ రాములు, జంగిటి వెంకటేష్, జంగిటి రవికుమార్ అట్టు, రాజు, జంగిటి మల్లేష్, కాకర్ల భీమయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం 5 లక్షల ఎల్ ఓ సి అందజేసిన మంత్రి శ్రీహరి



నారాయణపేట జూలై 11:మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం పులిమామిడి గ్రామానికి చెందిన సుతారి గోపాల్ చికిత్స కోసం రాష్ట్ర పాడి పరిశ్రమ క్రీడలు యువజన,మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శనివారం 5 లక్షల ఎల్ ఓ సి అందజేశారు.అనారోగ్యంతో గోపాల్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటుండగా తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం 5 లక్షల రూపాయల ఎల్ ఓ సి అందజేసి మంత్రి వాకిటి ధైర్యం చెప్పారు.

## నల్లగొండ ఈ ఆర్ఓ ఽ ఆర్డీవో తో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గురించి చర్చించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఈ ఆర్ ఓ ఽ ఆర్డీవో నల్లగొండ ని వారి కార్యాలయంలో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో నల్లగొండ నియోజకవర్గం లో తల ఎత్తుతున్న పలు సమస్యలపై చర్చించారు. నిష్పక్షపాతంగా ఎలక్ట్రోరల్ అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని, అనర్హులను జాబితా నుండి తొలగించాలని. అదేవిధంగా అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని,ముఖ్యంగా నల్లగొండ నగరానికి సంబంధించి, బయట గ్రామాలకు సంబంధించిన అనేక ఓట్లు ఓటర్ జాబితాలో ఉన్నాయని, గతంలో ఇక్కడ ఉద్యోగాలు చేసిన వారు ఇక్కడే ఓటర్ జాబితాలో ఇంకా కొనసాగుతున్నారని, ఓటరు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో గాక వేరే ప్రాంతాలకు ఓట్లు షిఫ్ట్ చేశారని, ఇలాంటివన్నీ సరిచేసి తప్పులు లేకుండా ఓటర్ జాబితా తయారు చేయాలని కోరారు .నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కార్పొరేటర్, బాజాపర్ దీప్తి,గోపగోని స్వాతి రాజశేఖర్ దండంపల్లి సత్తయ్య, గుండెబోయిన జంగయ్య,గాదె వివేక్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### వర్షాకాలంలో డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు



ఖమ్మం :లోకల్ గైడ్ :ప్రపంచ జనాభా దినోత్సవం (11-07-2026) సందర్భంగా మరియు ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు శనివారం ఖమ్మం పట్టణంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, జనాభా నియంత్రణ, తల్లి–శిశు ఆరోగ్యం, సమతుల్య కుటుంబ వ్యవస్థ, బాలికల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని, దీనివల్ల నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదలలో ఆటంకాలు వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు.వర్షాకాలం ప్రారంభమైనందున దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రపరచాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కూలర్లలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్వీయ వైద్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంట పాత్రల శుభ్రత, ఆహార నిల్వ విధానాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా హెచ్పీవీ టీకా యొక్క ప్రాముఖ్యతను వివరించిన డాక్టర్ డి. రామారావు, అర్హులైన బాలికలు తప్పనిసరిగా హెచ్పీవీ టీకా తీసుకోవాలని, ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తమ కుమార్తెలకు టీకా వేయించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో తరచూ కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, పి హెచ్ సి ఎం వి పాలెం నుండి మరియు హెచ్ఈఓ బర్రు అశాలు పాల్గొన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, ఖమ్మం.

## గురుజాల లో గుప్త నిధుల కలకలం ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద తవ్వకాలు



నారాయణపేట జూలై 11: నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గురుజాల లో గుప్తనిధుల తవ్వకాలు కలకలం రేపింది . గుప్త నిధుల కోసం శు క్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారు.సిద్ధి లింగేశ్వర మఠం పక్కన ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం కింద త్రవ్వకాలు జరిపారు. ఇది గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకొని వారిని అడ్డుకున్నారు. గుప్త నిధుల కోసం వచ్చిన దుండగులు పారిపోయారు.ఇలాంటివి ఘటనలు మండలంలో పలు గ్రామాలలో జరుగుతున్నా యని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వీటి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు పోలీసులు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం బాధ్యత పోలీసు వ్యవస్థ మీద ఉందని తెలిపారు. వీటికి ముఖ్య కారకులు ఎవరు వెనుక ఉన్నటువంటి వ్యక్తులు ఎవరు ఇలాంటి గుప్త నిధుల కోసం అర్ధరాత్రి గ్రామాలలో తవ్వకాలు జరుపుకున్న వారి పై ప్రత్యేక నిఘా ఉంచి అరికట్టాలని కోరుతున్నారు.

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగిద్దాం.... మాస్ లైన్



తల్లాడ:లోకల్ గైడ్ :తల్లాడ మండల కేంద్రంలో టి యు సి ఐ.... సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 2 వర్ధంతి సభ. ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించి జోహార్లు చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్ కే లాల్మియా మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ డిగ్రీ విద్యను మధ్యలో వదిలేసి అజ్ఞాతంలోకి వెళ్లి నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం పోరాడారు. తన 50 సంవత్సరాల ప్రజా ఉద్యమంలో భూమికోసం భుక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం పార్టీ ఎక్కడికెళ్లావంటే అక్కడికి వెళ్లి పని చేశారు. ఢిల్లీలో జరిగిన రైతు వ్యతిరేక నల చట్టాల ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నారు. రైతు ఉద్యమంలో ఉత్తర భారతమంతా తిరిగారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం ఖమ్మం జిల్లా ఒక మధ్యతరగతి కుటుంబం అంతా ఉద్యమకారుల కుటుంబం పెద్దనాన్న రాయల అప్పయ్య తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు. పెద్దన్న రాయల సుభాష్ చంద్రబోస్ 50 సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపిన వ్యక్తి. రాయల నాగేశ్వరరావు ఎంపీటీసీగా సర్పంచ్ గా ప్రజా జీవితం కొనసాగించిన వ్యక్తి వారి కుటుంబం అంతా త్యాగాల కుటుంబం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ చైర్మన్గా. అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పార్టీ రాష్ట్ర నాయకులుగా ఎన్నో సేవలు అందించారు. బయ్యారం గుండాల ఇల్లెందు కొత్తగూడెం సత్తుపల్లి టేకులపల్లి ప్రాంతాలలో పేద ప్రజలను ఐక్యం చేసి పోడు భూములను కొట్టించి పంచారు. ఆయన అకాల మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అని అన్నారు ఈ కార్యక్రమంలో ధరావత్ రమణ తిరుపతి ప్రతాప్ వీరు బాబు రాంబాబు కృష్ణయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు

## చెత్తను ఆపండి..గ్రామాలను రక్షించండి ప్రాణం పోయినా.. డంపింగ్ యార్డ్ రద్దుకు పోరాడుతా..

**ఇక్కడే చదివిన.. ఇక్కడే ఆడిన.. ఈ మట్టిలోనే కలిసిపోయేందుకు సిద్ధంగా ఉన్నా. పార్టీలకు అతీతంగా కలిసి వస్తే రైతు కండువా.. లేదంటే పార్టీ ఏజెండాతో ముందుకు పోతాం.. మహిళలు చీపుర్లు పట్టి చెత్తను ఊడ్చేయాలి. మహిళలు రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ వారసులు డంపింగ్ యార్డ్ రద్దయ్యేంత వరకు పోరాటం ఆగదు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ. మద్దతు తెలిపిన బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య. పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డే బాలయ్య.**



కొత్తూర్ జులై 11 (లోకల్ గైడ్) ప్రాణాలు పణంగా పెట్టైనా డంపింగ్ యార్డ్ ను అడ్డుకుంటానని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అన్నారు. సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శనివారం ఆయన సిద్ధాపూర్ గ్రామంలో బీఆర్ఎస్, బిజెపి నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన అంబేద్కర్ చౌరస్తా వద్ద మాట్లాడుతూ... ఇక్కడే చదివిన.. ఇక్కడే ఆడిన.. ఈ మట్టిలోనే కలిసిపోయేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. డంపింగ్ యార్డ్ ను తరిమికొట్టేందుకు తన ప్రాణానైనా వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నానని, డంపింగ్ యార్డ్ కొరకు చనిపోయాడని చరిత్రలో తన పేరు చెప్పుకునేందుకు సిద్ధం అని చెప్పారు . డంపింగ్ యార్డ్ కొరకు జరుగుతున్న పోరాటానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. మద్దతు తెలిపితే రైతు కండువాలతో ఉద్యమం చేపడతాం లేని పక్షంలో పార్టీ కండువాలతో ఉద్యమంలో పాల్గొంటామని పేర్కొన్నారు. రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ వారసులైన మీరు ఉద్యమంలో పాల్గొని మహిళల సత్తా నిరూపించాలని అన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లో కావాల్సిన తమ పిల్లలు డంపింగ్ యార్డ్ మహమ్మారితో వారి జీవితం అంధకారంలోకి వెళ్తుందని అన్నారు. డంపింగ్ యార్డ్ వస్తే తమ పిల్లల భవిష్యత్తు సమాప్తం అవుతుందని ఇక వారికి భవిష్యత్తు ఉండదని వాపోయారు. రోజుకు మూడు నుండి ఐదు వేల వాహనాల చెత్త వస్తుందని అన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని అవి అందరికీ అర్థమైన రోజు ఇంట్లో వంట బందు చేసి రోడ్డుపైకి వచ్చి కూర్చుంటారని తెలిపారు. ఇక్కడకు వచ్చిన మహిళలందరికీ నాది ఒకటే విన్నపం రేపటినుండి ప్రతి ఒక్కరిని ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ప్రతి ఒక్కరికి నచ్చజెప్పి డంపింగ్ యార్డ్ వల్ల జరిగే నష్టాన్ని వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైర్కాన్ పల్లి సర్పంచ్ శివ నాయకులు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, రెడ్యానాయక్, నరేందర్ రెడ్డి, బాబు రాజ్, రాందాస్ నాయక్, గోపాల్ నాయక్, బిచ్చ నాయక్, వడ్డే మల్లేష్, సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్, జ్యోతి నాయక్, గూని మహేష్, వడ్డే మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ కార్యదర్శిగా నియామకానంతరం ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన శిరీష సత్తూర్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్ మర్యాదపూర్వకంగా షెర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి గవేర్వేరుగా కలిసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి డీసీసీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి శిరీష సత్తూర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పూర్తి అంకితభావంతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు శిరీష సత్తూర్కు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## తోటపల్లి రిజర్వాయర్‌లో ఇథనాల్ వ్యర్థాలపై బీఆర్ఎస్ ఆందోళన

రైతులు, మత్స్యకారులకు నష్టం

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు పిలుపు:పాకాల మహిపాల్ రెడ్డి



లోకల్ గైడ్ బెజ్జంకి, జూలై 11: బెజ్జంకి మండలంలోని తోటపల్లి రిజర్వాయర్ లో ఇథనాల్ పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాలు కలవడంతో చేప పిల్లలు మృతి చెందడంతో పాటు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని బీఆర్ఎస్ బెజ్జంకి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆరోపించారు. రిజర్వాయర్‌లో నీటి కాలుష్యం కారణంగా మత్స్యకారుల జీవనాధారం దెబ్బతింటోందని, కలుషిత నీటిని వ్యవసాయానికి వినియోగించడం వల్ల భూముల సారవంతత తగ్గే ప్రమాదంతో పాటు పశువుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి, రిజర్వాయర్‌లోకి వ్యర్థ జలాలు చేరకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీటి నమూనాలను పరీక్షించి కాలుష్యానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులు, మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరిన మహిపాల్ రెడ్డి, ఈ సమస్యపై నిరసనగా బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ దుమాల మహేష్, పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, వార్డు సభ్యులు తిప్పరపు మహేష్, పొట్లపెల్లి శివ, రామంచ పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

మల్లాపూర్ లో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి



కొత్తూర్ జులై 11 ( లోకల్ గైడ్ )గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. శనివారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ఎస్సీ వాడలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వరూప,పంచాయతీ సెక్రెటరీ విక్రమ్ రెడ్డి,వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్,వరుణ్ గౌడ్,ప్రశాంత్,నాయకులు పెంటారెడ్డి,పాపిరెడ్డి,దయానంద్ రెడ్డి,దామోదర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, సుదర్శన్,పెద్ద నరసింహ, సుధాకర్,రాజు,నరసింహ,నవీన్, శ్రీశైలం,పద్మయ్య,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గ్రామ సర్పంచ్..

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న కొందుర్గ్ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్..



లోకల్ గైడ్ న్యూస్ 11 కొందుర్గ్ కొందుర్గ్ మండ ల కేంద్రంలోఆ హబ్ నీ స్థానిక గ్రామం ఎస్సే కాలని కి చెందిన రామగాళ్ళ కృష్ణయ్య మరణించాడని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చౌడపురం గారు మృతిడి అంత్య క్రియల నిమిత్తం అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి తన మానవత్వం చాటుకున్నారు. అయితే ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ కృష్ణయ్య అకాల మరణానికి చాలా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆబగవంతుణ్ణి ప్రార్థించారు ...

## 'పేదల కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం'

– సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 35,91,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే హరీష్ రావు

ఆటో ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు -- అవసరమైన వారికి అద్దాలు, శస్త్రచికిత్సలు ఉచితంగా అందిస్తామని హామీ



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 11: సిద్దిపేటలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి పేద ప్రజలకు వరంగా నిలుస్తోందని, ప్రతి ఒక్కరూ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆటో ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన శస్త్రచికిత్సలు అందించాలనే లక్ష్యంతో సిద్దిపేటలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్థికంగా స్తోమత ఉన్నవారు మాత్రమే చెల్లించాలని, పేదలకు ఎలాంటి భారం లేకుండా నాణ్యమైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు వెళ్లే అవకాశం లేని ప్రజలకు స్థానికంగానే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆసుపత్రి పనిచేస్తోందని, ఇప్పటికే వేలాది మందికి విజయవంతంగా చికిత్సలు, శస్త్రచికిత్సలు నిర్వహించామని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు, మెకానిక్‌లు, ఎలక్ట్రీషియన్‌లు వంటి వృత్తుల్లో ఉన్నవారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని చెప్పారు. ఈ శిబిరానికి రాలేని వారిని కూడా సమాచారం ఇచ్చి పరీక్షలు చేయించాలని కోరారు. ఎవరికైనా కళ్లద్దాలు అవసరమైతే ఉచితంగా అందిస్తామని, శస్త్రచికిత్స అవసరమైన వారికి కూడా పూర్తిస్థాయిలో సహాయం చేస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు. సిద్దిపేటలో విద్య, ఆరోగ్యం, తాగునీరు, రహదారులు తదితర రంగాల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేశామని, ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన అభివృద్ధికి పునాదిగా భావిస్తున్నామని అన్నారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని, ఆటో ఎలక్ట్రికల్ అసోసియేషన్ ప్రతినిధులు వినిపించిన సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆటో ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య బృందం, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 'పేదల కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం'

లోకల్ గైడ్. ఖమ్మం– సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిఖమ్మం : ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 35,91,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెల అక్క దౌల్తాబాద్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన

భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు-ఎస్ఐఆర్ కార్యక్రమం ఉద్దేశ్యం, ప్రాముఖ్యతను ప్రజలకు వివరించిన: వెన్నెలక్కా,చెరుకు శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్ దౌల్తాబాద్, జూలై 11: దౌల్తాబాద్ మండలంలోని దౌల్తాబాద్, తిరుమలపూర్, శేరిపల్లి బందారం, తిమ్మక్కపల్లి, రాయపోల్ గ్రామాల్లో నిర్వహించిన ఎస్ఐఆర్ (ూ×=) కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రజాగాయకుడు గద్దర్ కుమార్తె, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ వెన్నెల అక్క, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఎస్ఐఆర్ కార్యక్రమం ఉద్దేశ్యం, ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, రాయపోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగర రవి, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ అమర్ రెడ్డి, మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్‌తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల నాయకులు, గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారతీయ సంస్కృతిని విశ్వ వ్యాప్తం చేస్తున్న శ్రీ రాగ రమ్య సంస్థ వ్యవస్థాపకురాలు రమ్యానాయుడు




కుత్బుల్లాపూర్ జులై 10( లోకల్ గైడ్ ప్రతినిధి)కళాకారులు భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మిక తత్వాన్ని విశ్వ వ్యాప్తంగా చేస్తున్నారని హాస్య బ్రహ్మ సీనియర్ జర్నలిస్టు శంకర్ నారాయణ అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో రమ్యా నాయుడు ఆధ్వర్యంలో రాగ రమ్య సంస్థ నిర్వహించిన సంగీత నృత్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల నుండి 160 మంది చిన్నారులు పాల్గొని తమ నృత్య ప్రదర్శనలతో చూపరులను ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన హాస్యబ్రహ్మ శంకరనారాయణ మాట్లాడుతూ కళాకారులు చేసే ప్రదర్శనల ద్వారానే దేశభక్తి పెంపొందించి ప్రపంచంలోనే ప్రఖ్యాత పేరును రాణిస్తున్నామని కొనియాడారు. కళాకారులు భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మిక తత్వాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారని అభినందించారు. రాగ రమ్య సంస్థ గత 8 సంవత్సరాలలో 400 కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించారని అందులో 150 ఆధ్యాత్మిక కళా కార్యక్రమాలను ప్రముఖ పుణ్య క్షేత్రాలయిన తిరుపతి, కాణిపాకం, శ్రీశైలం, కాళహస్తి, స్వర్ణగిరి దేవాలయాల్లో నిర్వహించడం ఎంతో అద్భుతమన్నారు. రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, ఎక్స్ లెన్సీ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేషనల్ కో ఆర్డినేటర్ కదిరి వెంకట రమణా రావు మాట్లాడుతూ తాను శ్రీ రాగ రమ్య సంస్థ స్థాపించినప్పటి నుంచి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నానని, కళా కారుల ప్రతిభను గుర్తించి వారిని సత్కరించడం జరిగిందని అన్నారు. శ్రీ రాగ రమ్య సంస్థ చక్కటి అభిరుచిగల కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నరసింహులు శిష్యరికంలో నెమలికి నేర్పిన నడకలివే భరతనాట్య ప్రదర్శన అందరిని మంత్రముగ్ధులను చేసింది. సంగీత నృత్య గురువులు శిరీషా దేవి, సుప్రజ, నాగ జ్యోతి లలితా కామేశ్వరి, కవిత రాజ్యలక్ష్మి, నరసింహులు అనిత, రాధికా అశోక్, మేఘన ప్రణవి, ఉమాశ్రీ, గురు శరవణ, చందులు అతిధులుగా పాల్గొనడమే కాకుండా తమ శిష్యబృందాల చేత అందరినీ ఆకట్టుకునే ప్రదర్శనలు చేయడం విశేషంగా ఆకట్టుకున్నదని శ్రీ రాగ రమ్య వ్యవస్థాపకురాలు రమ్యానాయుడు అన్నారు.

## బద్దిపడగలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం -- ధైర్యంగా ఉండాలని సూచన



**లోకల్ గైడ్ నంగునూర్, జూలై 11: సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు నంగునూర్ మండలంలోని బద్దిపడగ గ్రామంలో పలువురు మృతుల కుటుంబాలను శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చుంచు స్వామి తండ్రి చుంచు లక్ష్మయ్య మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది ఉప్పర మల్లేశం తండ్రి ఉప్పర బాలయ్య మృతి పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా వడ్లూరి శ్రీనివాస్ తల్లి వడ్లూరి బాలవ్వ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని హరీష్ రావు సూచించారు.**

## సోషల్ మీడియా మోజుకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలి : షీ టీమ్ పోలీసులు



నారాయణపేట జూలై 11లోకల్ గైడ్ :విద్యార్థులు సెల్ ఫోన్లకి దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు షి టీం పోలీసులు అవగాహన కల్పించారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదిక పాఠశాలలో షీ టీం పోలీసులు విద్యార్థులకు మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చదువుపై శ్రద్ధ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవించడం వంటి పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం పోలీసులు కవిత, జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు బానిస కాకుండా అవసరమైన మేరకే వినియోగించాలని సూచించారు. మహిళలు, బాలికల పట్ల గౌరవంతో ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి వేధింపులు చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని, ఇటువంటి సంఘటనలు ఎదురైనా లేదా తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సోషల్ మీడియా ద్వారా అపరిచితులతో స్నేహాలు చేయడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులు, సందేశాలు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు చదువుపై పూర్తి దృష్టి సారించాలని, మంచి విలువలు, క్రమశిక్షణ అలవర్చుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో లేదా మహిళలపై వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే షీ టీం హెల్ప్‌లైన్ నంబర్ 8712670398కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు చెన్నప్ప, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుప్తనిధుల పేరుతో అక్రమ తవ్వకాలను అరికట్టాలి శివరాజ్ పాటిల్



నారాయణపేట జూలై 11లోకల్ గైడ్ :కృష్ణ మండలంలోని గురుజల్ గ్రామంలో సిద్ధి లింగేశ్వర మఠం పక్కన ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం అక్రమ తవ్వకాలు జరపడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని బీఆర్ఎస్ యువనాయకుడు శివరాజ్ పాటిల్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనను గమనించిన గ్రామస్థులు వెంటనే అక్కడికి చేరుకుని తవ్వకాలు జరుపుతున్న వారిని అడ్డుకోవడం అభినందనీయమన్నారు. ఇటీవలి కాలంలో మండలంలోని పలు గ్రామాల్లో గుప్తనిధుల పేరుతో ఇలాంటి అక్రమ తవ్వకాల ఘటనలు పునరావృతమవుతుండటం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాల యాలు, మఠాలు, పురాతన కట్టడాలను లక్ష్యంగా చేసుకుని అక్రమ తవ్వకా లకు పాల్పడుతున్న వ్యక్తులు, వారి వెనుక ఉన్న ముఠాలను పోలీసులు గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగ కుండా రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను కోరారు.గ్రామాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## సర్ ప్రక్రియ ను వేగవంతం చెయ్యాలి తహసీల్దార్ అబ్దుల్ రహమాన్



నారాయణపేట జూలై 11 (లోకల్ గైడ్ ), :మగనూరు మండలం లోని ఓబలాపూర్ మరియు కొత్తపల్లి గ్రామ లలో శనివారం తహసీల్దార్ అబ్దుల్ రహమాన్ పర్యటించి సర్ ప్రకీయ ను పరిశీలించారు, ప్రతి కుటుంబం దగ్గర కు వెళ్లి వివరాలు తప్పులు లేకుండా నమోదు చెయ్యాలని సూచించారు, సర్ కార్యక్రమా ని ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు,బి ఎల్ ఓ లు సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తాం... సామాజిక తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 11: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యా సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామని సామాజిక తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ అన్నారు. ఎస్ టీ ఎఫ్ జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా క్రాంతి కిరణ్ రాథోడ్ నియమించిన సందర్భంలో శుక్రవారం నిజామాబాదు ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం విద్యా రంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, సరైన వసతులు సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక కష్టాలు పడుతున్నారని అన్నారు. సరైన విద్యా బోధన అందక పోటీ పరీక్షలను తట్టుకోలేక వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక తెలంగాణ ఫ్రంట్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి వారితో కలిసి విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. విద్యార్థులకు సరైన విద్యాబోధన తోపాటు అన్ని రకాల వసతులు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన క్రాంతి కిరణ్ రాథోడ్ కు నియామక పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ ఎఫ్ సురేష్ నాయక్, వికాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అరుదైన సంగీత విన్యాసం... నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో 15 గంటల 'సుదీర్ఘ గానలహరి'



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా ఆదివారం ఒక అద్భుతమైన సంగీత కార్యక్రమం "మళ్లీ మళ్లీ ఇది రాని రోజు" నిర్వహించబడనుంది . స్వరమధురిమ కల్చరల్స్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమం సంగీత ప్రపంచంలో సరికొత్త చరిత్రకు నాంది పలకనుంది . ఈ సందర్భంగా స్వరమధురిమ కల్చరల్స్ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ మాట్లాడుతూ, "తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 9 అంతర్జాతీయ రికార్డులను తన ఖాతాలో వేసుకోబోతున్న మొట్టమొదటి పురుష గాయకుడు శ్రీ వి వి రెడ్డి గాత్రంతో ఈ కార్యక్రమం ఉదయం 6:00 నుండి ప్రారంభమై రాత్రి 10:00 వరకు జరుగును . ఆయనతో పాటు మరో 20 మంది గాయనీమణుల మధుర స్వరాలతో 15 గంటల పాటు ఏకధాటిగా 150 అత్యుత్తమ సినీ గీతాలను వినిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని సంగీత ప్రపంచంలో ఇదొక సుదీర్ఘ గానలహరిగా నిలిచిపోతుంది," అని తెలిపారు . సంగీతాభిమానులు , ప్రేక్షక దేవుళ్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మార్కపూడి నాగభూషణం (గౌరవ సలహాదారు స్వరమధురిమ కల్చరల్స్ ) నందిగామ రాజ్ కుమార్ జానీ ( చైర్మన్ , టీ7 స్టూడియోస్ ) దేవపంగు ఫణి (అధ్యక్షులు , సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్స్ ) భిక్షం ( సీనియర్ గాయకుడు ) , శ్రీకాంత్ కన్నా (కోలాట బృందం) , అద్దంకి నరసింహారావు (జానపద కళాకారుడు) మరియు ఇతర సంగీత కళాకారులు పాల్గొన్నారు .

## ప్రెస్ క్లబ్లో డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి స్క్రీనింగ్ క్యాంప్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 11: నిజామాబాద్ నగర ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులకు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి స్క్రీనింగ్ క్యాంపులో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే మాట్లాడుతూ.. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్ష క్యాంపు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ప్రీ విలేజ్ కార్డును సైతం జర్నలిస్టుల కోసం అందజేశారని, ఇందులో జె హెచ్ ఎస్ ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా కంటి ఆపరేషన్ సైతం నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ అగర్వాల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇచ్చే కార్డు తో పాటు జెహెచ్ఎస్ లో ఉచిత ఓపి, ఉచిత కంటి పరీక్షలు, ఉచిత సర్జరీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ కు వెళ్లకుండా నిజామాబాద్ అగర్వాల్ ఆసుపత్రిలోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని హాస్పత్రి వర్గాలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ సర్టిఫికెట్ లు ఇవ్వకుంటే గుర్తింపు రద్దు చేస్తాం.... ప్రైవేటు కళాశాలలకు జిల్లా ఇంటర్ విద్య అధికారి హెచ్చరిక



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 11: ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులకు ఫీజుల బకాయిల పేరిట సర్టిఫెక్ట్ లు ఇవ్వకుండా వేధిస్తే ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ఆ కళాశాలల గుర్తింపును రద్దు చేస్తామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ హెచ్చరించారు. గత మార్చి వార్షిక, మే సప్లిమెంటరీ పరీక్షలలో ఇంటర్ పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు పై చదువుల కోసం వారికి ఇవ్వాల్సిన టీ.సీ. లు, బోనోఫైడ్ ఇతర ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి ఇబ్బందులకు గురి చేసే కళాశాల యాజమాన్యాల పై బోర్డు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు కళాశాలల పై ఇంటర్ బోర్డు కు నివేదిస్తామనీ జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.

## రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాం ..

**వనపర్తి సెగ్మెంట్ లో 9 రోజుల్లో నే రూ.99.04 కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ.**

**రైతు సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇదే నిదర్శనం ..**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.**



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి, జులై 11:వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతు కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని శనివారం ఒక ప్రకటన లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల 40 వేల 286 మంది రైతులకు రూ. 8,759.60 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేయడం రైతుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.వనపర్తి జిల్లాలో 1,83,011 మంది రైతులకు రూ. 212.57 కోట్ల రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయని ఆయన తెలిపారు.అలాగే వనపర్తి నియోజకవర్గంలోని 92,115 మంది రైతులకు కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ. 99.04 కోట్లను జమ చేయడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. రైతు సంక్షేమాన్ని మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు భరోసాతో పాటు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్, ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించడం, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలతో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన అనేక వ్యవసాయ రాయితీలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. వరి, వేరుశనగ, కంది, ఆముదం వంటి పంటల విత్తనాలపై, ఎరువులపై, ట్రాక్టర్లు, రోటావేటర్లు, కల్టివేటర్లు, గొర్రులు, స్ప్రేయర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై అందే సబ్సిడీలను రద్దు చేసి ఒక్కో రైతుకు లభించాల్సిన రూ. 50 వేల నుంచి రూ. 1 లక్ష వరకు ప్రభుత్వ సహాయాన్ని దూరం చేసిందన్నారు. నేడు అదే రైతు సంక్షేమాన్ని తిరిగి గాడిలో పెట్టి ప్రతి దశలో అండగా నిలుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని చెప్పారు. రైతు నవ్వితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రైతు సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి అసలైన కొలమాని ఆయన తెలిపారు. రైతు భరోసా నిధుల విడుదల అందుకు ప్రత్యక్ష నిదర్శన్నారు. రైతును కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఎకరానికి, ప్రతి రైతు కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని ఎమ్మెల్యే తూ డి మేఘారెడ్డి పేర్కొన్నారు.

## మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో ఇన్వెస్టిచర్ వేడుక



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : త్రీ టౌన్ గుట్టల బజార్ లోని మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో ఇన్వెస్టిచర్ వేడుక శనివారం ఘనంగా జరిగింది . ఈ వేడుకలో పాఠశాల విద్యార్థి నాయకులకు , వివిధ సంఘాల అధ్యక్షులకు , కార్యదర్శులకు , మరియు ఇతర బాధ్యతలు స్వీకరించే విద్యార్థులకు , ఒక నిర్దిష్ట హోదా ,




గుర్తింపు మరియు బ్యాడ్జీలు ప్రధానం చేశారు . ముఖ్య అతిథిగా బ్రదర్ సంతోష్ కుమార్ (ప్రిన్సిపాల్ , సెయింట్ థెరీసా హై స్కూల్ , రామకృష్ణ పురం ) హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు . విద్యార్థులు తమ కొత్త పాత్రలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు . ఇన్వెస్టిచర్ వేడుకలో విద్యార్థి నాయకులు తమ బ్యాడ్జ్‌లను ధరించి , పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఈ వేడుక విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి మరియు పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుంది . విద్యార్థులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని , చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలని కోరారు . ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు , విద్యార్థిని , విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## భూ రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 11: రాష్ట్రంలో భూముల రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యంతో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఖమ్మం సమీకృత కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు.ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి చట్టం రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రీ-సర్వే కోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.



సర్వేలో పాల్గొనే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 60 చెల్లిస్తామని, విధులకు హాజరుకాని వారి లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని, రెండో విడత లబ్ధిదారుల ఎంపికలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు ఆగస్టు 15 నాటికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సిద్దిపేట సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఏడి సర్వే అండ్ ల్యాండ్ సుదర్శన్ తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కోసం... భూ రీ-సర్వే ప్రక్రియ వేగవంతంగా చేయాలి




నారాయణపేట జూలై 11:భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా భూ రీ సర్వే అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయం నుండి భూ రీ-సర్వే, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్,ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకుగురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు.రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలికవసతులు సమకూర్చాలనిఆదేశించారు.ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ. 10 చెల్లించి మొత్తం రూ. 60 అందజేస్తా మని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటా మని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరా లకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు.సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించా రు.పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరి ష్కారం లభిస్తుందని అన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికా రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుం బాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడత లో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడ తలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## వంగూరి వాచకం- నవరత్నాలు



1.మొక్కుల విలువ తెలిసేది
చిక్కులు వచ్చినప్పుడే
పిక్క బలం తెలిసేది
కుక్కలు వెంటపడినప్పుడే.

2.చిన్నదే అని వదిలితే
తెచ్చేను చూడు పెద్ద ముప్పు
చిన్న దోమ కుట్టినా
వచ్చేను కదా పెద్ద జబ్బు.

3.ఏమీ తెలియని వయసులో
సంతోషం
అన్నీ తెలిసిన దశలో
సంక్షోభం.

4.మనసుకు
మరుపు
చెరువుకు
అలుగు.

5.చేపకు చేటు
కొంగ జపం
పాపకు రేటు
దొంగ నెపం.

6.కాకికి కర్ణకఠోరం
కోకిల గానం
అల్పుడికి అరుచి
కమ్మని కావ్యం.

7.విలువలకు
సిలువ
నిలువలు
బలువ.

8.గెలుపును తెచ్చేది
అలుపు
తెలుపును చూపేది
నలుపు.

9.తనను కోసేవారికి
కన్నీరు తెప్పించేది ఉల్లి
తను మోసిన వారికై
కన్నీరు భరించేది తల్లి .

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

## శాస్త్రీయ దృక్పథమే సమాజ మార్పుకు మార్గం.




లోకల్ గైడ్. ఖమ్మం. డా.యలమంచిలి రవీంద్రనాథ్.ప్రస్తుతం అంతర్జాతీయంగా,దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ,ఆర్థిక,సామాజిక పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకోవాలంటే లోతైన అధ్యయనం,వర్గ విశ్లేషణ తప్పనిసరి అని ప్రముఖ వైద్యులు డా.యలమంచిలి రవీంద్రనాథ్



అన్నారు.ఈరోజు ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా సెంటర్ శాఖల సభ్యుల శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.నిరుద్యోగం,ధరల పెరుగుదల,కార్పొరేట్ అనుకూల విధానాలు,కార్మిక చట్టాల నిర్వీర్యం వంటి సమస్యలు యాదృచ్ఛికంగా రాలేదని వీటి వెనుక ఉన్న నవ ఉదారవాద ఆర్థిక విధానాలను అధ్యయనం చేయకుండా పరిష్కారం సాధ్యం కాదు అన్నారు.నిజమైన సమస్యల నుండి మళ్లించడానికి కుట్రపూరితంగా రెచ్చగొడుతున్న కుల,మత రాజకీయాల స్వభావాన్ని అర్థం చేసుకోవాలి అని హెచ్చరించారు.చరిత్ర,సమాజ శాస్త్రం ద్వారానే దీనిని ఎదుర్కోవచ్చుని అన్నారు.కార్మికులు,రైతులు, విద్యార్థులు,మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలంటే మొదట సరైన అవగాహన ఉండాలని అందుకే అధ్యయన తరగతులు,చర్చలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాన్ని గుడ్డిగా నమ్మకుండా,గణాంకాలను,విధానాలను,ప్రపంచ అనుభవాలను పోల్చి చూసి అధ్యయనం చేస్తేనే వాస్తవం బయటకు వస్తుందని,సిపిఎం ఎప్పుడూ అధ్యయనం-ఆచరణ అనే సూత్రాన్ని నమ్ముతూ. అదే మార్గంలో ప్రజలను చైతన్యపరుస్తుందని స్పష్టం చేశారు.ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారాలు కావాలంటే సమగ్రమైన అధ్యయనం అవసరమని తెలిపారు.సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ట్రంప్ ఆర్థిక విధానాలు,అరాచకాలు సామ్రాజ్యవాదం చివర దశకు పరాకాష్టగా మారుతుందని,పెట్టుబడిదారీ సమాజానికి ఆఖరి ఘడియలు దగ్గరికొచ్చాయని భవిష్యత్ అంతా కమ్యూనిస్టుల వైపుకు మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, విద్యావేత్తలు ఎల్.వి.రావు,బోడపట్ల రవీందర్,మల్లెంపాటి వీరభద్రం,బండారు రమేష్,పారుపల్లి ఝాన్సీ,బి.రాజేశ్వరరావు,వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్‌లో గంజాయి విక్రయ ముఠాపై పోలీసుల దాడి -- ఇద్దరు అరెస్ట్, 80 గ్రాముల గంజాయి స్వాధీనం



**నాగ్‌పూర్ నుంచి గంజాయి తెచ్చి**
**జగదేవ్‌పూర్--గజ్వేల్ ప్రాంతాల్లో విక్రయం..**
**ఇద్దరు పరారీలో**

లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 11: జగదేవ్‌పూర్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక దాడిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, 80 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, హోండా యాక్టివా, రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసుల వివరాల ప్రకారం, జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన చింతకింది అజయ్ కుమార్ (20), పీర్లపల్లి గ్రామానికి చెందిన బత్రెంకల శశిధర్ (25)లను అరెస్టు చేశారు. జగదేవ్‌పూర్‌కు చెందిన రాయవరం రాజు, గజ్వేల్‌కు చెందిన చక్రి పరారీలో ఉన్నారు.విచారణలో నిందితులు నెల రోజుల క్రితం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు వెళ్లి గుర్తుతెలియని వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు, కొంత తాము వినియోగించుకొని మిగిలిన గంజాయిని జగదేవ్‌పూర్, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఒక్కో ప్యాకెట్‌ను రూ.500 చొప్పున విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు.శనివారం జగదేవ్‌పూర్ సబ్‌స్టేషన్ పరిసరాల్లో గజ్వేల్‌కు చెందిన చక్రికి 10 గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేయగా, చక్రి తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను అక్కడే వదిలి పరారయ్యాడు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.గజ్వేల్ ఏసీపీ నర్సింలు మాట్లాడుతూ, గంజాయి సహా మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా చట్టరీత్యా నేరమని, అలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కేసును ఛేదించిన జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, కానిస్టేబుళ్లు లింగం, బాలకిషన్‌లను ఏసీపీ అభినందించారు.

## ప్రజా సమస్యలపై పోరాటానికి జనసేన సిద్ధం జనసేనపార్టీ ప్రచార కార్యదర్శి సాగర్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 11(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ప్రజాసమస్యలపై పోరాడేందుకు జనసేన సిద్ధంగా ఉన్నట్లు జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు సినీ నటులు ఆర్ కే నాయుడు పేర్కొన్నారు.శనివారం పార్టీ ఉమ్మడి వరంగల్ కో ఆర్డినేటర్ మాదిరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి హనుమకొండ సుబేదారిలో జనసేనపార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల గడ్డ ఓరుగల్లులో జనసేన పార్టీ బలోపేతానికి జనసైనికులు కృషి చేయాలని కోరారు.ప్రజా సమస్యలపై పోరాడుతూ నిత్యం ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలో చాలా మంది ప్రముఖులు చేరానున్నట్లు పేర్కొన్నారు.రాబోయే గ్రేటర్ మునిసిపల్ ఎన్నికల్లో జనసేన గెలుపే లక్ష్యంగా ముందుకు పోతుందని తెలిపారు.డా.పద్మజ దేవి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలో జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై జనసైనికులు పని చేయాలని కోరారు.త్వరలో ఉమ్మడి జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డా.గోళ్ళ రాజేంద్ర ప్రసాద్,గాదె పృథ్వీ,గడ్డం రాకేష్,శివకోటి,అనుదీప్,అమంచ సునీల్,రవితేజ,కొలిపాక వంశీకృష్ణ,మెడిద ప్రశాంత్ రెడ్డి,గొపు నవీన్,ముస్కు రమేష్,బర్ల శివ,సిద్దులు గౌడ్,దినేష్,గట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో--641 రద్దు చెయ్యాలి జులై -13న సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి

**కొత్తూరు మండల లంబాడి హక్కుల పోరాట సమితి నుంచి బిచ్య నాయక్ పిలుపు**
**డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**
**బంజారా యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**



కొత్తూర్ జులై 11 (లోకల్ గైడ్)కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌కు సంబంధించిన జీవో--641ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని,ప్రజల హక్కులు గ్రామాల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరుతూ జూలై 13న నిర్వహించే చలో సీఎం క్యాంప్ కార్యాలయం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొత్తూరు మండల లంబాడి హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి బిచ్య నాయక్ పిలుపునిచ్చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల అభ్యంతరాలు, గ్రామస్థుల ఆందోళనలను ప్రభుత్వం గౌరవించి జీవో--641పై పునర్విమర్శ చేయాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన, శాంతియుత ప్రజాస్వామ్య మార్గంలో తమ స్వరాన్ని వినిపించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.లంబాడి--బంజారా యువత,మహిళలు,రైతులు, కార్మికులు,ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు ఐక్యంగా పాల్గొని ఉద్యమానికి బలం చేకూర్చాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల భాగస్వామ్యంతో జరిగే శాంతియుత ఉద్యమాలే ప్రజాస్వామ్యానికి బలమని పేర్కొన్నారు.ప్రతి గ్రామం నుంచి భాగస్వామ్యం కావాలని ప్రతి కుటుంబం నుంచి ఒక ప్రతినిధి అనే నినాదంతో ఉద్యమాన్ని విజయవంతం చేయాలని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని బిచ్య నాయక్ విజ్ఞప్తి చేశారు.

# భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కోసం...
# భూ రీ-సర్వే ప్రక్రియ వేగవంతంగా చేయాలి




నారాయణపేట జులై 11 లోకల్ గైడ్:భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా భూ రీ సర్వే అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయం నుండి భూ రీ-సర్వే, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్,ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకుగురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు.రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలికవసతులు సమకూర్చాలనిఆదేశించారు.ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటా మని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరా లకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు.సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించా రు.పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరి ష్కారం లభిస్తుందని అన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికా రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుం బాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడత లో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడ తలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

### రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్

మాట్లాడుతూ తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించి న వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించా రు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రం లోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయా లని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రమేష్ , సర్వే ల్యాండ్ రికార్డ్ ఏ.డి.వేణు గోపాల్ పాల్గొన్నారు.

## జనసేన ను తెలంగాణ లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారుస్తాం -- డాక్టర్ గడల శ్రీనివాసరావు




లోకల్ గైడ్. ఖమ్మంఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రారంభించినట్లు మాజీ హెల్త్ డైరెక్టర్, జనసేన రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకు, సామాజిక చైతన్యానికి చిరునామా అని పేర్కొన్న ఆయన, గోదావరి జలాలు, సింగరేణి బొగ్గు గనులు, అటవీ సంపద, ఖనిజ వనరులు, సారవంతమైన వ్యవసాయ భూములు వంటి అపార సహజ సంపద ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధిలో వెనుకబడటం పాలకుల రాజకీయ వైఫల్యానికి నిదర్శనమన్నారు.సహజ వనరులు ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన చోట, నిరుద్యోగం, సాగునీటి సమస్యలు, పారిశ్రామిక అభివృద్ధి లోపం, రైతుల ఇబ్బందులు, గిరిజన ప్రాంతాల నిర్లక్ష్యం ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, యువతకు ఉపాధి, రైతులకు భరోసా, మహిళలకు ఆర్థిక భద్రత వంటి హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లాలో గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించే ప్రాజెక్టులు, సింగరేణి కార్మికుల సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధర, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మెరుగైన వైద్య, విద్యా సదుపాయాలు వంటి అంశాలపై జనసేన నిరంతరం ప్రజల తరపున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.జనసేన పార్టీ కేవలం ఎన్నికల కోసం పనిచేసే పార్టీ కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలు, ఆందోళనలు, ప్రజా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను బలోపేతం చేసి యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులను జనసేనతో అనుసంధానం చేస్తామని వెల్లడించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు, తదుపరి అన్ని ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో జనసేన పార్టీ సమర్థవంతంగా పోటీ చేస్తుందని తెలిపారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలను ప్రజలు చూశారని, ఇప్పుడు నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన రాజకీయాలకు అవకాశం ఇవ్వాల్సిన సమయం వచ్చిందన్నారు.రేపు కొత్తగూడెంలో నిర్వహించే ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర నాయకులు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.ఈ సమావేశం ద్వారా జిల్లాలో జనసేనను మరింత బలోపేతం చేసే కార్యాచరణకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జి మిరియాలు రామకృష్ణతో పాటు తుడుం ఉత్తమ్ రాజ్, భానోత్ దేవేందర్, సచ్చు శ్రవంత్ కన్నా, జగన్ మోహన్, తుమలపూడి గంగాధర్, శివరాత్రి రమణ కుమార్, కొమ్ము ఆచూత్, మైలవరపు మణికంఠ, శీలం వంశీ, దేవిడ్ రాజు, కట్ట రామకృష్ణ, పిట్టల కళ్యాణ్, కొప్పుల నిర్మల, విజయలక్ష్మి, పూలరావు, అనుముల నరేష్, బాలరాజు, ఉపేందర్, రాకేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

**ఉద్యమాలకు సిద్ధం కావాలి**
**ఈనెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన**
**15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా**
**ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలకు శ్రీకారం**
**షాద్‌నగర్ మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు నేతల వెల్లడి**




కొత్తూర్ జులై 11 (లోకల్ గైడ్)జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు షాద్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జె. రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి సాయినాథ్ రెడ్డి మాట్లాడారు.

### 13న కలెక్టరేట్ వద్ద నిరసన..

జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అదే రోజు ఉదయం 9 గంటలకు షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్తామని తెలిపారు. 15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ ఈ నెల 15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హెల్త్ కార్డులు అమలు కావడం లేదు జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలు కావడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆస్పత్రుల్లో హెల్త్ కార్డులు అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జర్నలిస్టులందరికీ నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలిజర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ ఇప్పటికీ తుది నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రక్రియ ముందుకు సాగడం లేదని విమర్శించారు. జర్నలిస్టులకు ఆశలు చూపి, తర్వాత ఆ ఆశలపై నీళ్లు చల్లే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. వెంటనే ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ఆలస్యం అవుతోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డులు లేక బస్ పాస్‌లు పొందడంలో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పెన్షన్, ఫీజు రాయితీపై డిమాండ్ జర్నలిస్టులకు నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని, అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమాల్లో పాల్గొని హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న నాయకులు ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జె. రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, సభ్యులు రాకేష్, కృష్ణ, మహేష్, శివకుమార్, మల్లేష్, రాజు, శేఖర్, వారణాసి జగన్, దిర్శనం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్




ములుగు జిల్లా( లోకల్ గైడ్ ) ములుగు జిల్లా కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు మండలంలోని పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ఈ కార్యక్రమంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,మున్సిపాలిటీ కౌన్సిలర్ కేశెట్టి నవీన్,ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి,బండారుపల్లి గ్రామ కమిటీ ,పొట్లాపూర్ మాజీ సర్పంచ్ అంకిరెడ్డి,నాయకులు విజయ్ యాదవ్,యూత్ నాయకులు ప్రభు,సందీప్,కిశోర్,తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు ఎన్యూమరేషన్ భర్తీ చేయాల్సిందే కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 11:గత ఎన్నికల్లో మేము ఓటు వేశాం మా ఓటు ఓటరు జాబితాలో ఉంది అని ధీమాతో ఎవ్వరూ ఉండవద్దని, తప్పకుండా ఎన్యూమరేషన్ పత్రం పూరించి ఇవ్వకపోతే ఓటరు జాబితాలో పేరు తొలగించబడుతుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక హెచ్చరించారు.శనివారం జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ 130,131 పోలింగ్ కేంద్రాలు, బాపునగర్ 122,156 పోలింగ్ కేంద్రాల పరిధిలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాల పూరించే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలో ఎన్యూమరేషన్ పత్రాలు పూరించే ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతోందని, బి ఎల్ వో లు పత్రాలు పూరించడంలో ఓటర్లకు సహకరించాలని ఆమె సూచించారు. ఎస్ ఐ ఆర్ అంటే కొత్తగా ఓటరు జాబితా తయారీ అని, ఇంతకు ముందు ఉన్న జాబితా పూర్తిగా రద్దు అయి కొత్త జాబితా వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్ శంకర్, వార్డు కౌన్సిలర్లు కందేన్ పల్లి సత్యమ్మ, రాఘవేంద్ర, వార్డు ఆఫీసర్లు, బీఎల్ వో లు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన సర్పంచ్ దండు ప్రవీణ్




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 11 : సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పాయిగూడెం , తులిస్య తండా , భిక్య తండా గ్రామాలలో ఉన్న హ్యాండ్ పంపులకు సర్పంచ్ దండు ప్రవీణ్ పర్యవేక్షణ లో ఫ్లస్సింగ్ నిర్వహించి , పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టడం జరిగింది. దీర్ఘకాలంగా నెలకొన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు విజయవంతంగా పూర్తి చేయబడినాయి. దీంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి, చాలా కాలంగా ఉన్న మంచినీటి సమస్యకు స్వస్థి పలికిండు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్య రాణి , వార్డ్ సభ్యులు జార్పుల శాలి , వాంకుడోత్ రమేష్ , అజ్మీరా మమత , మాలోత్ విజయ , బోర్ మెకానిక్ మోహన్ రావు , గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పంచాయతీ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హ్యాండ్ పంపుల మరమ్మతులతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కావడంతో గ్రామ పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోస్టర్ విధానం రద్దు చేసే వరకు ప్రభుత్వ నోటిఫికేషన్లు నిలిపి వేయాలి

భీమ్ మిషన్ ఐడియాలజీ (బి ఎం ఐ) డిమాండ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 11(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ,అశాస్త్రీయమైన రోస్టర్ విధానం రద్దు చేసే వరకు ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ, విద్య, ప్రమోషన్ల నోటిఫికేషన్లు వెంటనే నిలిపి వేయాలని భీమ్ మిషన్ ఐడియాలజీ (బి ఎం ఐ) రాష్ట్ర అధ్యక్షులు దామల్ల సర్వయ్య డిమాండ్ చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కాన్ఫరెన్స్ హాల్ లో భీమ్ మిషన్ ఐడియాలజీ, హనుమకొండ జిల్లా కన్వీనర్ దండు మోహన్ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ, రోస్టర్ విధానం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్వయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాలలు చేసిన కృషికి కృతజ్ఞత మరిచి పోయి, రోస్టర్ విధానంతో తడిగుడ్డతో మాలల గొంతు కోస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీనీ భూ స్థాపితం చేయాలని కంకణం కట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో చేశారని మండిపడ్డారు. రిటైర్డ్ సీనియర్ ఇంజనీర్ తంబళ్ల చిట్టిబాబు మాట్లాడుతూ..ఆర్టికల్ 341(2) ప్రకారం షెడ్యూల్డ్ కులాలను చేర్పులు మార్పులు చేసే అధికారం పార్లమెంట్ చట్టం ద్వార మాత్రమే అధికారం ఉంటుందన్నారు. రాష్ట్రాలకు ఎలాంటి అధికారం లేదని స్పష్టం చేశారు. రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య మాట్లాడుతూ రోస్టర్ పేరుతో మాలలకు అన్యాయం చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవసరమైతే..న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టు కంకణాల సంతోష్ మాట్లాడుతూ..భిక్షమెత్తుకుంటే హక్కులు పొందలేదని, పోరాడి హక్కులు సాధించుకోవాలన్న డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని అవసరమైతే మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణ డిప్యూటి సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ,కునమల్ల అనురాధ, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ( డి ఏ ఓ),ప్రొఫెసర్ వై.వెంకయ్య, డిపార్ట్మెంట్ ఆఫ్ జూయలాజీ హెడ్ కేయూ, కొత్త రవి, హన్మకొండ బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరీ. రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతీ, డాక్టర్ శేషగిరి, రిటైర్డ్ ఎస్ఈ ముడిదెల శంకర్, డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ విగ్రహా పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ బండి అశోక్, మాలమహా నాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబూరావు,మాల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్,మాల సంఘాల జే ఏ సి కన్వీనర్ పోనుగంటి లక్ష్మీనారాయణ, సురాశి విక్రమ్, జిల్లా నాయకులు అంకేశ్వారపు రామచందర్, పనికల శ్రీనివాస్, దండ్రి సదానందం, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.నల్లగొండ జిల్లాలో 13-07-2026 న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాహుల్ తెలిపారు.జిల్లాలో సుమారు 17 లక్షల జనాభా ఉండగా, 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,90,134 మంది పిల్లలు, కిశోరులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందనున్నారు. వీరి కోసం 4,17,400 ఆల్బెండజోల్ (400 మి.గ్రా.) మాత్రలు సిద్ధంగా ఉంచారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలు, వృత్తి విద్యా (వొకేషనల్) కళాశాలల్లో శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య పర్యవేక్షకులు ద్వారా మాత్రలు పంపిణీ చేయబడతాయి.

మోతాదు:

1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు -- అర మాత్ర.2 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి -- ఒక ఆల్బెండజోల్ (400 మి.గ్రా.) మాత్ర.ఆల్బెండజోల్ మాత్రల వల్ల కలిగే ప్రయోజనాలు:శరీరంలోని నులిపురుగులను నిర్మూలిస్తుంది. రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది.పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుంది.చురుకుదనం, పోషకాహార శోషణ పెరుగుతుంది.చదువుపై ఏకాగ్రత మెరుగుపడుతుంది. సురక్షితమైన, తక్కువ ఖర్చుతో కూడిన ఒకే ఒక్క మోతాదు చికిత్స.నులిపురుగులు ప్రధానంగా మలినమైన నేలలో ఆడుకోవడం, చేతులు పరిశుభ్రంగా కడుక్కోకపోవడం, బహిరంగ మలవిసర్జన వంటి కారణాల వల్ల వ్యాపిస్తాయి. ఒకరి మలం ద్వారా మరొకరికి సంక్రమించే అవకాశం ఉంటుంది.

నివారణ చర్యలు:

వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించాలి.మలవిసర్జన అనంతరం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.గోర్లు తరచూ కత్తిరించుకోవాలి.వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి.పిల్లలు చెప్పులు ధరించేలా చూడాలి.జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలికకు ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించి, నులిపురుగుల నివారణతో పాటు రక్తహీనత లేని ఆరోగ్యవంతమైన పిల్లలను తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాహుల్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, వృత్తి విద్యా (వొకేషనల్) కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత సిబ్బంది సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

ఉద్యమాలకు సిద్ధం కావాలి

ఈనెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన

15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా

ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలకు శ్రీకారం

షాద్‌నగర్ మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు నేతల వెల్లడి




కొత్తూర్ జులై 11 (లోకల్ గైడ్)జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు షాద్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జె. రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి సాయినాథ్ రెడ్డి మాట్లాడారు.

### 13న కలెక్టరేట్ వద్ద నిరసన..

జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలిజర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అదే రోజు ఉదయం 9 గంటలకు షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్తామని తెలిపారు. 15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ ఈ నెల 15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హెల్త్ కార్డులు అమలు కావడం లేదు జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలు కావడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆస్పత్రుల్లో హెల్త్ కార్డులు అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జర్నలిస్టులందరికీ నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలిజర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ ఇప్పటికీ తుది నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రక్రియ ముందుకు సాగడం లేదని విమర్శించారు. జర్నలిస్టులకు ఆశలు చూపి, తర్వాత ఆ ఆశలపై నీళ్లు చల్లే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. వెంటనే ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు.

### అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ఆలస్యం అవుతోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డులు లేక బస్ పాస్‌లు పొందడంలో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### పెన్షన్, ఫీజు రాయితీపై డిమాండ్

జర్నలిస్టులకు నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని, అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

### ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలు

టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమాల్లో పాల్గొని హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పాల్గొన్న నాయకులుఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జె. రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, సభ్యులు రాకేష్, కృష్ణ, మహేష్, శివకుమార్, మల్లేష్, రాజు, శేఖర్, వారణాసి జగన్, దిర్శనం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ వేగవంతానికి బి ఎల్ ఓ 2 ల సహకారం తీసుకోండి

సర్ జిల్లా ఇంఛార్జి రఘువీర్ యాదవ్



నారాయణపేట జూలై 11: ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం కావాలంటే బిఎల్వోలు ఆయా బూతులలో బిఎల్ఎ 2 ల సహకారం తీసుకోవాలని సర్ జిల్లా ఇంఛార్జి కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ సూచించారు.జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు కేవలము 20 నుండి 25 శాతం మాత్రమే పారాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా ఇంచార్జ్ రఘువీర్ యాదవ్ బిజెపి జిల్లా మీడియా ఇంచార్జ్ కిరణ్ కుమార్ తో కలిసి శనివారం నారాయణపేటలోని 128 నుండి మొదలుకొని 163 బూతుల వరకు వార్డ్ నెంబర్లు 5 6 7 8 పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా కేంద్రాలలో బిఎల్ఓ లతో మాట్లాడి వారికి సహకరించా లని బిజెపి బి ఎల్ ఓ 2లతో పాటు ఆయా వార్డు అధ్యక్షు లు బూతు అధ్యక్షులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా బిఎల్వోలు ఈ ప్రక్రియను మరింత వేగవంతంగా తీసుకుపోవా లంటే ఆన్లైన్ పరిజ్ఞానం కలిగి ఉన్న వ్యక్తులను ఎవరైనా ప్రభుత్వ సంబంధిత వ్యక్తుల సహకారం తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్ డి ఓ గతో మాట్లాడి ఈ విషయం సూచించడం జరిగిందని తెలిపారు.

## రేపు వనపర్తి కి రాష్ట్ర మంత్రుల పర్యటన ...

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి , జులై 11:వనపర్తి నియోజకవర్గంలో ఈ నెల13న వివిధ అభివృద్ధి పనులకు శంఖు స్థాపన చేయడానికి రాష్ట్ర మంత్రులు రానున్నారని శనివారం ఒక లిఖిత పూర్వక ప్రకటనలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలిపారు. వనపర్తి లో రూ: 130 కోట్లతో చేపట్టనున్నా హెచ్ ఏఎం రోడ్డు ప్రాజెక్ట్ పనులకు రాష్ట్ర మంత్రులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి , ఎంపీ డా. మల్లు రవి లు శంఖుస్థాపన చేస్తారని ఆయన తెలిపారు. వనపర్తికి వస్తున్న మంత్రుల కు వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పడుతారని ఆయన తెలిపారు. అదే విధంగా పట్టణంలో బైక్ ర్యాలీ చేసిన అనంతరం పట్టంలోని ఆర్ జీ గార్డెన్ లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు . మంత్రుల తో పాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి లు పాల్గోంటారని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమానికి వనపర్తి,పెబ్బేరు మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వనపర్తి సెగ్మేంట్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు, పీసీసీ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, సర్పంచులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## బస్వాపూర్ రైతులకు న్యాయం చేయాలి.

## ట్రాక్టర్ విడుదల చేసి సాగుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి.

- పేద రైతులను వేధించడం సరికాదు.
- అటవీ శాఖ అధికారులపై సమగ్ర విచారణ జరపాలి.
- తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల సమితి ఎం కె పి ఖదీర్ పాషా.



లోకల్ గైడ్/బంట్వారం:వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం బస్వాపూర్ గ్రామంలో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పేద రైతులను అటవీ శాఖ అధికారులు వేధించడం అమానుషమని, బాధ్యులపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల సమితి వికారాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఎం.కె.పి. ఖదీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... బస్వాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 263/49లో మూడు ఎకరాల భూమిని దాదాపు 60 ఏళ్లుగా పేద రైతులు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. రైతుల వద్ద పట్టా పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ అటవీ శాఖ అధికారులు వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. గురువారం రైతులు తమ పొలాల్లో సాగు పనులు నిర్వహిస్తుండగా అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు రైతులను పోలీస్ స్టేషన్‌కు తరలించి నేరస్థుల్లా వ్యవహరించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఖదీర్ పాషా విమర్శించారు. జీవనాధారమైన వ్యవసాయాన్ని అడ్డుకోవడం వల్ల రైతు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌ను విడుదల చేయాలని, రైతులను వేధించిన అటవీ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తరతరాలుగా సాగు చేస్తున్న రైతులకు భూమిపై హక్కులు కల్పించి వారి జీవనోపాధికి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల సమితి నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత రైతులకు న్యాయం చేయాలని ఎం.కె.పి. ఖదీర్ పాషా కోరారు.

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను సన్మానించిన బండి ప్రభాకర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ యాదగిరిగుట్ట నరసింహస్వామి దేవస్థానం సభ్యునిగా ఎన్నికై శనివారం ప్రమాణస్వీకారం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను యాదగిరిగుట్ట దేవస్థానం వద్ద కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ చిలుముల శంకర్,ఎస్సీ సెల్ స్టేట్ సెక్రెటరీ జమ్మికుంట విజయ్ కుమార్,మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక (17)ను కిడ్నప్ చేసి మరో ప్రాంతంలోని చెరువు వద్దకు తీసుకెళ్లి హత్యాచారం చేసి హత్యాచేశాడు.



అక్కడి నుంచి వచ్చి తన ఇంట్లో నిద్రిస్తున్న భార్య, తన ఇద్దరు పిల్లలను అతి కిరాతకంగా నరికి చంపాడు. అభం శుభం తెలియని 5 సంవత్సరాల ఇద్దరు పిల్లలను కనికరం లేకుండా కసాయివాడిలా మారిన చంపిన నరహంతకుడు రాజశేఖర్ ను బహిరంగంగా ఊరి తీయాలని బాధిత కుటుంబ సభ్యులు, ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తూ షాబాద్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. ఈ అరుగురి దారుణ హత్య షాబాద్ మండలంలోని దైవాలగూడలో సంచలనం సృష్టించింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం....షాబాద్ మండలం దైవాలగూడ కు చెందిన రాజశేఖర్ (28) వృత్తి రీత్యా రియల్ ఎస్టేట్ చేస్తాడు. ఇతనికి భార్య, ఇద్దరు సంతానం కలరు. అయితే షాబాద్ లో నివాముండే 17 ఏళ్ల బాలిక శంషాబాద్ లో కాలేజీ చేస్తుంది. తో ప్రేమ పేరుతో గత కోంతకాలంగా వేదిస్తున్నాడు. దీంతో బాధితులు మే 16వ తేదీ షాబాద్ పి ఎస్ లో ఫిర్యాదు చేయడంతో నిందితునిపై పొక్సో కేసు నమోదైంది. ఈ కేసులో రాజశేకర్ జైలుకెళ్లి వచ్చాడు. ఈ కక్షతోనే శనివారం (తేదీ 10 జులై ) నాడు రాత్రి 11 గంటలకు షాబాద్ లో బాలిక ఇంటికి వెళ్లి ఆమె తల్లి, నానమ్మ ను కత్తితో దారుణంగా హత్య చేసి బాలికను నాగర్ గుడ వైపు ఓ చెరువు వద్దకు తీసుకెళ్లి హత్యాచారం చేసిన తరువాత హత్యచేశాడు. అనంతరం తన ఇళ్ళు దైవాలగూడకి వెళ్ళిన నిందితుడు ఇంట్లో నిద్రిస్తున్న తన భార్య, ఇద్దరు పిల్లలను దారుణంగా హత్య చేశాడు. "నేనే ఆరు మందిని మర్డర్ చేశాను... ఒకచోట ముగ్గురిని, మరొకచోట ముగ్గురిని హతమార్చాను" అంటూ తల్లిదండ్రులకు ఫోన్ "నేను కూడా చచ్చిపోతున్నా..." నిందితుడి హెచ్చరికఆరు మందిని పొట్టనబెట్టుకున్న సదరు వ్యక్తి... "కొద్దిసేపట్లో నేను కూడా చచ్చిపోతున్నాను" అని సంచలన ప్రకటన చేశాడు. ఈ మాటతో అప్రమత్తమైన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునే లోపే నిందితుడు తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులువిషయం తెలియగానే రంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారులు, భారీగా పోలీసు బందోబస్తుతో షాబాద్ పరిసర ప్రాంతాలకు చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, అసలు ఈ దారుణానికి గల కారణాలు ఏంటి? పాత కక్షలా? లేక కుటుంబ కలహాలా? అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. ఒకే రోజు ఆరు మంది హత్యకు గురికావడంతో షాబాద్ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి.మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం పైన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న చేస్తున్నారు...సంఘటన స్థలానికి చేరుకున్న సైబరాబాద్ సీపీ రమేష్, ఫ్యూచర్ సిటీ సిపి తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతం చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.. డాగ్ స్కాడ్ తో తనిఖీలు నిర్వహించారు

## ఈ నెల 15 నుండి శాకాంభరి ఉత్సవాలు

ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఈవో, అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై11(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,ఈనెల 15వ తేదీ బుధవారం నుండి 29వ తేదీ బుధవారం వరకు శ్రీ భద్రకాళి దేవస్థానం నందు దేవతాయాజన (రాకాంతదీక్షా) పూర్వక శాకంభరి నవరాత్ర మహోత్సవములు నిర్వహిస్తామని శ్రీ భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఈవో, అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత తెలిపారు. శ్రీ భద్రకాళి దేవస్థాన ఆవరణలో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో భద్రకాళి శేషు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని శాఖాంభరి ఉత్సవాలు ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 15వ తేదీ బుధవారం శ్రీ భద్రకాళి అమ్మవారికి సహస్ర కలశాభిషేకం నిర్వహిస్తామని 15 వ తేదీ నుండి 29 వ తేదీ బుధవారం వరకు ప్రతిరోజు ఒక్కో క్రమంలో, రూపంలో అమ్మవారిని అలంకరిస్తామని, 29 వ తేదీ బుధవారం పలు విధమైన శాకంలతో (కూరగాయలతో) శాకాంభరి అలంకారము అత్యంత వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని తెలిపారు. ఆలయ ఈవో, అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నందున భక్తులు సహకరించాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో ముఖ్య అర్చకులు నాగరాజు శర్మ, ఇంఛార్జ్ సూపరింటెండెంట్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కమిటీ లే పునాది.

# మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్....వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై11(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కమిటీలే పునాది అని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం హనుమకొండ జిల్లా ఆరెపల్లి వజ్రా గార్డెన్స్‌లో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.





బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కమిటీలే పునాది అని అన్నారు. ప్రతి బూత్‌లో కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, కొత్త సభ్యత్వాలు, చేరికలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తేనే తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు చురుకుగా పాల్గొని ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రతి మండలం, డివిజన్, శక్తికేంద్రం, బూత్ స్థాయిలో పార్టీని పటిష్ఠం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శిస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే కార్యాచరణ ప్రణాళికలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తనేని ధర్మారావు, మాజీ మేయర్ డా. రాజేశ్వర్ రావు , మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. కాళీ ప్రసాద్, రావు పద్మ ,చాడ స్వాతి,సరోత్తం రెడ్డి, రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, డా. విజయ్ చంద్ర రెడ్డి, గొట్టికొప్పుల రాంబాబు, మాజీ జిల్లా అధ్యక్షులు మంధ ఐలయ్య ,రాజయ్య యాదవ్ , దొంతి దేవేందర్ రెడ్డి , రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కందగట్ల సత్యనారాయణ , రాష్ట్ర ఎన్ఆర్ఐ సెల్ సహ-కన్వీనర్ అభినవ్ భాస్కర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంత్ లాల్ , సంద్ర మధు , మేఘనాథ్ , రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు జన్ను మధు, జిల్లా పదాధికారులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల మరియు డివిజన్ అధ్యక్షులు, మోర్చాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన గ్రామాలలో సోమవారం నుండి భూభారతి రీ సర్వే .

నల్గొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన గ్రామాలలో సోమవారం నుండి భూభారతి రీ- సర్వే చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు . భూ భారతి రీ -సర్వే, సాదా బైనామాలు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో భూభారతి రీ- సర్వే పై జిల్లా కలెక్టర్ వివరాలను మంత్రికి సమర్పిస్తూ సోమవారం నుండి నిర్దేశించిన 70 గ్రామాల లో రీ సర్వే నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ,గతంలో ప్రజాపాలన, రెవెన్యూ సదస్సులు, ఇతర సందర్భాలలో స్వీకరించిన దరఖాస్తులన్నింటి పరిగణనలోకి తీసుకొని సర్వే నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాకు ఇదివరకే కేటాయించిన లైసెన్స్ సర్వేయర్లతో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, కొంతమంది సర్వేయర్లను




మిర్యాలగూడ నక్ష సర్వే కార్యక్రమంలో వినియోగించుకొంటున్నామని, వారిని కూడా రీ సర్వేలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. సర్వే నిర్వహించేందుకు జిల్లాలో అవసరమైన యంత్ర సామాగ్రి అందుబాటులో ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. నల్గొండ జిల్లాలో సర్వేను వేగవంతం చేయాలని ఈ విషయమై రెవిన్యూ అదనపు కలెక్టర్, ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మంత్రి ఆదేశించారు.అంతకుముందు మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు రెవెన్యూ అధికారులకు భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి రీ - సర్వే ఒక్కటే మార్గమని, అందువల్ల జిల్లా కలెక్టర్లు , రెవెన్యూ అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు బోయ్ భారతి రీ- సర్వే పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. గతంలో లోపభూయిష్టంగా ఉన్న ధరణి స్థానంలో భూ భారతిని తీసుకురావడం జరిగిందని, భూ భారతి చట్టం పూర్తిస్థాయిలో అమలైనప్పుడే భూ ఆసాములకు న్యాయం కలగడమే కాకుండా వారి భూములకు భద్రత ఏర్పడుతుందన్నారు . రీ -సర్వే కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే లైసెన్సుడ్ సర్వేయర్లను జిల్లాలకు కేటాయించి శిక్షణ ఇవ్వడం జరిగిందని ,వారి సేవలను వినియోగించుకోవాలని, ఇందుకుగాను ప్రస్తుతం పనిచేస్తున్న సర్వేయర్లతోపాటు, తక్కిన వారికి ఈనెల 20 లోపు వాట్సప్ మెసేజ్ ద్వారా సమాచారం అందించి వెంటనే విధులలో చేరి సర్వే పనులు ప్రారంభించే విధంగా చూడాలని, నెలాఖరునాటికి ఎంతమంది సర్వేయర్లు పనిచేస్తున్నది, ఎంత మంది పనిచేయని వివరాలు సమర్పించాలని చెప్పారు. ఒకవేళ ఎవరైనా పని చేసేందుకు ఇష్టం లేకపోతే అలాంటి వారి లైసెన్సును రద్దు చేస్తామని తెలిపారు. పనిచేస్తున్న సర్వేయర్లకు సంబంధించిన కమిషన్ చెల్లింపులో జాప్యం చేయవద్దని కలెక్టర్లతో కోరారు. నిర్దేశించిన గ్రామాలలో సర్వేను వేగవంతం చేయాలని, అలాగే ఇదివరకే నిర్దేశించిన సమయం ప్రకారం మార్చి 2027 లోపు మూడు విడతల సర్వే పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళపై మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ఇంకా కొన్నిచోట్ల పెండింగ్ లో ఉన్నాయని ,వాటిని వెంటనే పూర్తి చేయాలని, రెండో విడత మంజూరు చేసిన ఇండ్ల పనులు కూడా ప్రారంభమవుతున్న దృష్ట్యా మొదటి విడత ఇండ్లు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెండవ విడతలో గుడిసెలలో నివసించే వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని, కొన్ని జిల్లాలలో గుత్తి కోయలు ఎక్కువగా గుడిసెలలో నివసిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గుత్తి కోయిలకు మంజూరు చేసే ఇండ్లు సాధారణ మంజూరు జాబితాలో కలపకుండా వేరువేరుగా తయారు చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట లబ్ధిదారులకు అప్పగించాలని మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీలో భాగంగా ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి జూలై 15, 30, ఆగస్టు 15న విడతలవారీగా బాలికలరెసిడెన్షియల్ పాఠశాలలు, బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ముందుగా ఒక జత యూనిఫామ్ ఇచ్చేందుకు సరిపోయే వస్త్రం రానుందని, అందువల్ల ఈ విషయంపై జిల్లా కలెక్టర్లు తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్సీవోలు, తదితరులతో సమావేశం నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన యూనిఫామ్ కుట్టించే ఏర్పాటు చేయాలని, మెప్మా, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలలో ఇది వరకే టైలర్లను గుర్తించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం యూనిఫామ్ త్వరితగతిన కుట్టించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ రాష్ట్ర స్థాయి విసీ నుండి పాల్గొనగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ఏ డి దేవరాజ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రావు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.


## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ కె. హైమావతి

జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం -- అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 11: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండలం మోతే గ్రామంతో పాటు సిద్దిపేట పట్టణంలోని కాళ్లకుంట్ల కాలనీ, శివాజీనగర్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌మరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, బీఎల్‌వోల వారీగా డిజిటలైజేషన్ ప్రక్రియ కూడా వేగంగా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు.దేశంలో ప్రతి అర్హుడైన ఓటరికి ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల సంఘం ఉద్దేశమని, ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్‌వోలకు బీఎల్ఏలు సహకరించాలని, ఫారాలను పూర్తిగా నింపి డిజిటలైజేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు హక్కు ఉన్న వారి వివరాలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం అక్బర్‌పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, సంబంధిత తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో 4గురు నిందితుల అరెస్టు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన బత్తి సంతోష్ అనే యువకుడి పై హత్యాయత్నం చేసిన 4గురు నిందితులను శనివారం కొత్త బస్టాండ్ వద్ద అరెస్టు చేసినట్లు వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5న స్థానిక బార్ అండ్ రెస్టారెంట్ లో బాధితుడు తన స్నేహితునితో మద్యం సేవిస్తుండగా వీడియో ఎందుకు తీస్తున్నామని నిందితులు గొడవపడ్డారని,అనంతరం బ్రదర్స్ బేకరీ ఎదుట మళ్లీ ఎదురుపడి గొడవకు దిగగా ప్రధాన నిందితుడు రాసబత్తుల గణేష్ కత్తితో దాడి చేయగా,మిగతా నిందితులు ఫిర్యాదుదారుడిని పట్టుకున్నారు.ఈ దాడిలో బాధితుడికి ఎడమవైపు ఛాతిపై,సాగర్‌కు కుడిచేతి మో చేయిపై తీవ్ర గాయాలైనట్లు తెలిపారు.అనంతరం నిందితులంతా అక్కడి నుంచి పరారయ్యారు.కాగా చిన్న భూధకు చెందిన అచ్చ శివకుమార్,ఒడ్డి వెంకటేష్,మహ్మద్ అబిద్,తిప్పని బాలరాజు లను అరెస్టు చేసినట్లు తెలిపారు.ప్రధాన నిందితుడురాసబత్తుల గణేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.పట్టణంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పనులు పరిశీలించిన తహశీల్దార్



చిన్నంబావి, జులై 11చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ పనులను తహశీల్దార్ కె. శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఆర్ఐ కురుమూర్తితో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న నమోదు ప్రక్రియ, ఇంటింటికీ



దరఖాస్తుల పంపిణీ, సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎస్ఐఆర్‌కు సంబంధించిన దరఖాస్తుల పంపిణీ 99 శాతం పూర్తైందని తెలిపారు. మిగిలిన పంపిణీతో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో వివరాల నమోదు సమయంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామస్థులు అవసరమైన ధ్రువపత్రాలు, వివరాలను సకాలంలో అందజేసి అధికారులకు సహకరించాలని కోరారు. యువత, యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగస్వాములై తప్పులులేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కురుమూర్తి, జీపీఓ శ్రీశైలం, గోవిందమ్మ, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారంల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

రోజుకు కనీసం 100 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేయాలి -- బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు కలెక్టర్ ఆదేశం



వనపర్తి జిల్లా ప్రతినిది11 జూలై శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఆర్డీఓ కార్యాలయంతో పాటు పట్టణంలోని కేడీఆర్ నగర్, చందాపూర్ గ్రామాల్లో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించి బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి బీఎల్‌వో రోజుకు కనీసం 100 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వాలంటీర్ల సహాయాన్ని తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలు నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సంబంధిత బీఎల్‌వోలకు తిరిగి అందజేయాలని విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ఫారాలను సమర్పించని పక్షంలో ఓటరు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉందని ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించిన కలెక్టర్, 2002 ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను గుర్తించడంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. అనంతరం కేడీఆర్ నగర్‌లో తనిఖీ నిర్వహించిన కలెక్టర్, కొంతమంది బీఎల్‌వోలు ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు అందజేసి, సకాలంలో వాటిని సేకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని కఠినంగా హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## హైబ్రిడ్ సీడ్స్ ఆర్గనైజర్ మోసం: ఎనిమిది నెలలైనా చెల్లించని వరి డబ్బులు -- నట్టేట మునిగిన పచ్చునూర్ రైతులు

ఒప్పంద పత్రాలు రాసిచ్చి మోసం చేసిన ఐటీసీ హైబ్రిడ్ సీడ్స్ ఆర్గనైజర్ ఉప్పు రవీందర్

బాధిత రైతులకు తక్షణమే పూర్తి డబ్బులు చెల్లించాలని ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎల్కపల్లి పౌల్ డిమాండ్



మానకొండూర్, ప్రతినిధి, జూలై 11,మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామం లో జరిగిన విలేకరుల సమావేశం లో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎల్కపల్లి పౌల్ మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఐటీసీ హైబ్రిడ్ సీడ్స్ ఆర్గనైజర్ ఉప్పు రవీందర్ మోసపూరిత వాగ్దానాలతో రైతులను నట్టేట ముంచడం అత్యంత విచారకరం. ప్రముఖ కంపెనీల పేరుతో చలామణి అవుతూ, తన అధికార, ధన బలంతో రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని .గత వర్షాకాలంలో పచ్చునూర్ గ్రామానికి చెందిన సుమారు 10 మంది రైతులతో ఉప్పు రవీందర్ ఒప్పంద పత్రాలు రాసుకున్నాడు. మేల్, ఫీమేల్ ఐటీసీ విత్తనాలు ఇచ్చి, ఎకరాకు ?60,000 ఇస్తామని, దిగుబడి 4 క్వింటాళ్లు దాటితే ?70,000 చెల్లిస్తామని నమ్మబలికాడు. రైతులు నమ్మి కష్టపడి పంట పండించారు. వరి ధాన్యం కాంటా వేసే సమయంలో కూడా రైతులకు పూర్తి డబ్బులు ఇస్తానని మాయమాటలు చెప్పి వడ్లను తీసుకెళ్లాడు. ధాన్యం జోకి నేటికి 8 నెలలు గడుస్తున్నా రైతులకు రావాల్సిన పూర్తి డబ్బులు చెల్లించకుండా ఉప్పు రవి ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. కష్టపడి పండించిన పంటకు డబ్బులు అందక రైతులు లబోదిబోమంటున్నారు. నాలుగు నెలల క్రితమే బాధిత రైతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, సదరు ఆర్గనైజర్ కంపెనీ నుంచి డబ్బులు రాగానే ఇస్తానంటూ తెలివిగా తప్పించుకుంటూ కాలయాపన చేస్తున్నాడు. కంపెనీల పేరు చెప్పి రైతుల శ్రమను దోచుకుంటున్న ఇలాంటి మోసపూరిత ఆర్గనైజర్లపై అధికారులు, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత పచ్చునూర్ గ్రామ రైతులకు రావాల్సిన పూర్తి డబ్బులను తక్షణమే ఇప్పించి, వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. ఈ సమావేశం లో రైతులు గోపు లక్ష్మ రెడ్డి, జీడీ పెల్లి శంకర్ రెడ్డి, గోపు మహిపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పై జనం తిరుగుబాటు





రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): షాబాద్ మండలం దైవాలగూడ లో జరిగిన అరుగురి దారుణ హత్య ను తెలుసుకొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘటన స్థలానికి చేరుకొని విషయాన్ని తెలుసుకొంటుండగా అప్పటికే తీవ్ర ఆగ్రహంతో ఆందోళన చేస్తున్న బాధితులు, ప్రజలు ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పొక్సో కేసులో అరెస్టై జైలుకు వెళ్లిన నిందితునికి కఠిన శిక్ష పడకుండా తక్షణమే బెయిల్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ముందుకు నుంచి తమకు ప్రాణాన్ని ఉందని బాలిక కుటుంబ సభ్యులు పలుమార్లు షాబాద్ పోలీసులకు మొరపెట్టుకున్న అతనిపై తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీ చేతగానితనం, పోలీసుల నిర్లక్ష్యం వల్లనే నేడు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బాధితులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తుండగా అప్పటికే ఆదరంతో ఉన్న జనం బాధితులు ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అంతటితో కాకుండా ఎమ్మెల్యే పై విరుచుకుపడే ప్రయత్నం చేస్తుండగా ఎమ్మెల్యే కాలే యాదయ్య అక్కడి పరిస్థితిని చూసి బయటకు వెళుతుండగా అయన పై దాడిచేసేందుకు జనం పరుగులు తిశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య తృటిలో తప్పించుకుని అక్కడి నుంచి పరుగులు తిశారు. ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్ ఇతర అధికారులు అక్కడి నుంచి వెళ్లి పోయారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్. షాబాద్ ఘటనను తెలుసుకోవడానికి వస్తున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే ఈ సబితా ఇంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి ఈ కార్తిక్ రెడ్డి లను పోలీసులు ముందస్తుగానే చేవెళ్ల వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షనించాయని ఆరోపించారు. పోలీసుల వైఫల్యం వలన ఓ కరుడుగట్టిన నేరస్తుడి చేతిలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోం శాఖ ను తన వద్దనే పెట్టుకున్న ఆయన ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# షాబాద్ హత్యలపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం.



హైదరాబాద్, జులై 11( లోకల్ గైడ్ ): : రంగారెడ్డి జిల్లా షాబాద్, దైవాలగూడలో జరిగిన ఘోర హత్యల ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి.. హత్య ఘటనపై కఠిన చర్యలు ఆదేశించారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి సీతక్క రాజస్థాన్ నుంచే సంబంధిత పోలీస్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన మంత్రి.. వారికి తక్షణ సహాయం అందించాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆమె హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు మానసిక, సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.


## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్నం నరేందర్ రెడ్డిల అరెస్ట్.

చేవెళ్ల, ( లోకల్ గైడ్ ): షాబాద్ లో జరిగిన హత్యలకు నిరసనగా సంఘీభావం తెలిపేందుకు వెళు



_న్న బిఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి లను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన పోలీసులు శంకరపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు. షాబాద్ మండలంలో జరిగిన ఘటన అత్యంత దారుణమని, ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోం మంత్రి పదవీని తన వద్దని ఉంచుకోని ఏమి లాభం అని ప్రశ్నించారు. అదేవిధంగా ఈ ఘటనకు పోలీసుల వైఫల్యం కూడా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ ఘటనకు బాధితులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నిందితుడిని పోలీసులే కాపాడుతున్నారు: బాలిక మేనమామ నరేష్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): బాలికపై లైంగిక వేధింపుల కేసులో పోలీసుల తీరుపై బాధిత కుటుంబం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బాలిక మేనమామ నరేష్ మాట్లాడుతూ.. తమ మేనకోడలిని రాజ్‌కుమార్ అనే వ్యక్తి లైంగికంగా వేధించాడని, ఈ విషయాన్ని బయటపెడితే చంపేస్తానంటూ రాజ్‌కుమార్ తమ కుటుంబాన్ని బెదిరించాడని తెలిపారు. 2025 మే 16న షాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసులు దానిని సీరియస్‌గా తీసుకోలేదని ఆరోపించారు. అంతేకాకుండా, 2025 మార్చి 4న బాలిక తండ్రి మల్లేష్ ఆకస్మికంగా మరణించగా, 'మల్లేష్‌ను చంపినట్టే మిమ్మల్నీ చంపుతాను' అంటూ నిందితుడు తమ కుటుంబాన్ని బెదిరించాడని నరేష్ తెలిపారు. ఈ కేసులో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, దర్యాప్తును తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. ఎస్ఐ రమేష్, సీఐ కాంతారెడ్డి కేసును సక్రమంగా విచారించలేదని, నిందితుడికి పోలీసులే అండగా నిలుస్తున్నారని విమర్శించారు. పోలీసులు తమకు న్యాయం చేసేవరకు నిరసన విరమించబోమని నరేష్ స్పష్టం చేశారుc

## ఆరుగురి హత్య కేసులో కీలక చర్య

## సీఐ క్రాంతి రెడ్డి సస్పెన్షన్ పోక్సో కేసులో నిర్లక్ష్యంపై విమర్శలు

ప్రాథమిక విచారణ తర్వాత ఆదేశాలు.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ ): రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో సంచలనం సృష్టించిన ఆరుగురి హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోనున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు షాబాద్ సీఐ క్రాంతి రెడ్డిని సస్పెండ్ చేస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడు రాజ్‌కుమార్‌పై గతంలోనే ఒక మైనర్ బాలిక ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ అతనిపై తగిన చర్యలు తీసుకోకపోవడమే ఈ ఘోరానికి కారణమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాధిత మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు గతంలోనే రాజ్‌కుమార్‌పై పోక్సో (పోక్సో) చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే, కేసు నమోదైనప్పటికీ నిందితుడిని సకాలంలో అరెస్టు చేయకపోవడాన్ని బాలిక కుటుంబ సభ్యులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. నిందితుడు రాజ్‌కుమార్‌కు షాబాద్ ఎస్సై క్రాంతి రెడ్డితో పాటు స్థానిక ఇన్స్పెక్టర్ కూడా లోపాయికారీగా సహకరించారని, పోలీసుల అండదండలు ఉండటం వల్లే అతను ఇంతటి ఘాతుకానికి ఒడిగట్టాడని బాధిత కుటుంబ సభ్యులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసుల వైఫల్యంపై తీవ్ర విమర్శలు రావడంతో రంగంలోకి దిగిన సీపీ, ప్రాథమిక విచారణ అనంతరం ఎస్సై క్రాంతి రెడ్డిని సస్పెండ్ చేశారు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనలో పోలీసుల కీలక ప్రకటన చేశారు. నిందితుడు రాజ్‌కుమార్‌ను పట్టిస్తే రూ.2లక్షల రివార్డు ఇస్తామని వెల్లడించారు. నిందితుడు రాజ్‌కుమార్ కోసం 10 బృందాలతో పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు.

## ఒక వ్యక్తికి ఒక చోటే ఓటు హక్కు కల్గి ఉండాలి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తంరెడ్డి.

రెండు చోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు పాలు తప్పదు.

ఓటరు తీసుకున్న ఎన్యుమరేషన్ ఫామ్ తిరిగి బి ఎల్ఓకి ఇవ్వకుంటే ఓటు కోల్పోయే ప్రమాదం ఉంది.

ఓటర్లు జాగ్రత్తగా ఉండాలి.



లోకల్ గైడ్, కొందుర్గు.భారత ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక దగ్గరే ఓటు హక్కు కల్గివుండాలని, వేర్వేరు ప్రాంతాల్లో రెండు ఓట్లను కల్గి ఉండడం చట్ట వ్యతిరేకం అలాంటి వ్యక్తులకు చట్ట రీత్యా శిక్షకు అర్హులవుతారని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొగురి పురుషోత్తం రెడ్డి అన్నారు. రేగడి చిల్కమర్రి గ్రామంలో శనివారం సమగ్ర ఓటర్ సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కొగురి పురుషోత్తం రెడ్డి ఓటర్ల వివరాల నమోదు, సవరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, అవసరమైన మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు.ఓటరు తీసుకున్న ఎన్యుమరేషన్ ఫామ్ తిరిగి బిఎల్ఓ కి ఇవ్వకుంటే ఓటు కోల్పోయే ప్రమాదం ఉన్నది కావున గమనించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ ,బిఎల్ఏ బొట్టు శ్రీను,బిఎల్ఓ విజయ లక్ష్మి,జీపీఓ నరేష్ యాదవ్,ఏ ఈఓ లక్ష్మీకాంత్,సర్ కో ఆర్డినేటర్లు పేదింటి రమేష్,మానక్క గణేష్,తుమలపల్లి శివకుమార్ రెడ్డి,చిన్న జంగయ్య,సునిగంటి రవీందర్ రెడ్డి,నల్ల శేఖర్,తుమలపల్లి భానుప్రకాష్ రెడ్డి,చాకలి మల్లేష్, కొత్త కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ ఆరు హత్యలకు పోలీసుల వైఫల్యమే స్పష్టంగా కనిపిస్తుంది

### రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్



కొత్తూరు జులై 11 (లోకల్ గైడ్)రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన ఆరు హత్యల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్ బాలికపై పోక్సో కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన నిందితుడు బాధిత కుటుంబాన్ని బెదిరిస్తున్నప్పటికీ, కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసిన తగిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు.పోలీసుల నిర్లక్ష్యమే ఈ దారుణ ఘటనకు కారణమైందని విమర్శించారు. ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యులకు తక్షణమే పూర్తి భద్రత కల్పించాలని,ఫిర్యాదును పట్టించుకోని బాధ్యులైన పోలీసు అధికారులను సస్పెండ్ చేసి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే,ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో మహిళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. షాబాద్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ హోంశాఖ బాధ్యతలు గతంలో దిశ కేసులో తీసుకున చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్ డిమాండ్ చేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న తెలంగాణ జర్నలిస్టుల "ఛలో పార్లమెంట్"

జంతర్ మంతర్ లో ఒకరోజు ధర్నా.

హైదరాబాద్, జూలై 11( లోకల్ గైడ్ ) : కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 27వ తేదీన "తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల డిమాండ్ల సాధనకై ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు వారు శనివారం మీడియాకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణ చట్టం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు తదితర డిమాండ్ల పై 27న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద (జంతర్ మంతర్ లో) ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన స్కీం ను కేంద్ర ప్రభుత్వం గత కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించలేదని, దీంతో జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసుల సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన సందర్భంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్"నుఏర్పాటు చేయాలని కోరారు. రిటైర్డ్ జర్నలిస్టులకు కొన్ని రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేదని, దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులను నిలువరించేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు.ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సర్ ప్రక్రియలో పొరపాట్లు లేకుండా చూడాలి నిజమైన ఓటర్లకు అన్యాయం జరగవద్దు గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

రెండు చోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు



కొత్తూర్ జులై 11 (లోకల్ గైడ్) బిఎల్వోలు సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియ నమోదులో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దయానంద్ గుప్తా మాట్లాడుతూ.. సర్ పత్రాల నమోదును సమగ్రంగా పరిశీలించాలని, కొత్తగా ఫోటోలను అతికించాలని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ జాబితాలో పొరపాటులను సవారించడం, కొత్త ఓటర్ల నమోదు కోసం చేపట్టిన ఈ ప్రక్రియను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని ఆయన అన్నారు.అలా ఉంటే ఏడాది జైలు శిక్ష,జరిమానా పడుతుందని సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా హెచ్చరించారు.

# భూముల రీసర్వేను పారదర్శకంగా నిర్వహించాలి రెవెన్యూ,గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్రంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర మంత్రి,హైదారాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్,గృహ నిర్మాణ శాఖ ఎండి విపి గౌతమ్,సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూముల సర్వే,రీసర్వే కార్యక్రమం అమలు,పురోగతి,చేపట్టాల్సిన కార్యాచరణ,భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం,ఇందిరమ్మ ఇండ్లు,2పడక గదుల ఇండ్ల పంపిణీ,విద్యార్థుల యూనిఫాంల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు రాష్ట్రంలో రెవెన్యూ మ్యాపులు అందుబాటులో లేని గ్రామాలకు శాశ్వత భూ రికార్డుల రూపకల్పన లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70గ్రామాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం,జిపిఎస్ ఆధారిత సర్వే పరికరాలు,డిజిటల్ మ్యాపింగ్ విధానాలను వినియోగిస్తు రీసర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియలో ప్రతి దశలో పారదర్శకత,ఖచ్చితత్వం పాటించాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.జిల్లా కలెక్టర్లు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షిస్తు ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని,అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.గ్రామస్థులకు సర్వేపై పూర్తి అవగాహన కల్పించి,వారి అభ్యంతరాలు,సందేహాలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.సమగ్ర సర్వే పూర్తయిన అనంతరం రాష్ట్రంలో భూ రికార్డులు మరింత ఖచ్చితత్వంతో సిద్ధమవడంతో భూ వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి కారణాలను గుర్తించి,నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతిలో భూ రీసర్వే కొరకు శిక్షణ పొందిన 5వేల 700మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని,రెగ్యులర్ సర్వేయర్లు,లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413ప్రాంతాలలో చేపట్టిన రీ సర్వేతో 95శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు.సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు పరిష్కరించి,అర్హులైన వారికి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు భూముల రీ సర్వే,భూభారతి,సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం,ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెలకు రేవంత్ రెడ్డి సవాల్: 'ఆ గజదొంగల గుంపులో చేరొద్దు.. చేతనైతే ఆ రెండు డిమాండ్లు నెరవేర్చండి'



లోకల్ గైడ్ : హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు, మేడిగడ్డ బ్యారేజీ నీటి ఎత్తిపోతలపై బీఆర్ఎస్, బీజేపీ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ముందు రెండు స్పష్టమైన డిమాండ్లను ఉంచారు.

### సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన 2 డిమాండ్లు:

ఎన్డీఎస్ఏను ఒప్పించండి -- మేం సహకరిస్తాం: నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీఖూూ)ని కలిసి మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోసేలా అనుమతి తీసుకురావాలని ఈటెలకు సవాల్ విసిరారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు.సీబీఐ విచారణను ముందుకు తీసుకెళ్లండి: మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల అవినీతిపై 2025 సెప్టెంబర్ 1న తమ ప్రభుత్వం జీవో నెం. 104 జారీ చేస్తూ కేసును సీబీఐకి అప్పగించిందని గుర్తుచేశారు. కేంద్ర పరిధిలోని సీబీఐ వద్ద ఈ ఫైళ్లు ఎందుకు మూలుగుతున్నాయో, విచారణ ఎందుకు వేగంగా సాగడం లేదో ఈటెల సమాధానం చెప్పాలన్నారు.

## దేవాలయానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించిన పటేల్ రమేష్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన నివాసంలో పెన్‌పహాడ్ మండలం మేఘ్య తండా గ్రామ పంచాయతీ లో గంగలి తండా లో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, దేవాలయాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించే కేంద్రాలని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి అవసరాలు, సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతతో కృషి చేస్తానని తెలిపారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా నిరంతరం సహకారం అందిస్తానని పేర్కొన్నారు.అనంతరం మేఘ్య తండా సర్పంచ్ భూక్య రాజు నాయక్ మాట్లాడుతూ, మార్చి 25న దేవాలయ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈరోజు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేవాలయ నిర్మాణానికి ఆయన అందించిన సహకారానికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పటేల్ రమేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాలోతు వరలక్ష్మి వెంకన్న, సిద్దు, శోభన్, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్2026 పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించి,అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.శనివారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్,పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని,ఈనెల 24వరకు పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులు,బూత్ స్థాయి ఏజెంట్లు,సూపర్వైజర్లు,ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని,ఓటరు జాబితాలో నమోదు చేసే దిశగా ఇంటింటా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.గ్రామంలోని 4వార్డులను సందర్శించి ఇంటింటి సర్వే,ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు ప్రక్రియను పరిశీలించారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు చేయాలని,ఫారాల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటిస్తు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలలో మరింత విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను మండల విద్యాధికారితో కలిసి సందర్శించి రిజిస్టర్లు,విద్యార్థుల హాజరు,తరగతి గదులు,పరిసరాలను పరిశీలించారు.



విద్యాభ్యాసం,వసతి,భోజనం,త్రాగునీటి సౌకర్యం,పారిశుధ్యం,ఇతర సౌకర్యాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు,ఇతర అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత,మెనూ అమలు తీరును పరిశీలించారు.తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి తరగతి గదులు,గ్రంథాలయం,పాఠశాల ఆవరణను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలు పెంపొందేలా నాణ్యమైన బోధన అందించాలని,గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు,నాణ్యమైన విద్యపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించి విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి మండలం రవీంద్ర నగర్,బూదఖుర్ద్ గ్రామపంచాయతీలలోని కాశిరెడ్డిపల్లి లలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్ కృష్ణ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్,మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ నెల 24లోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టంగా నమోదు చేయాలని,అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా సృష్టి సారించాలని తెలిపారు.మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలురు,బాలికల పాఠశాలలు,కళాశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,విద్యార్థుల హాజరు,పరిసరాలు,భోజనశాల,తరగతి గదులు పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యార్థులలో అభ్యసన నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా బోధన చేయాలని,విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని తెలిపారు.

## ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన నెన్నెల కాంగ్రెస్ నాయకులు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)యాదాద్రి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా శనివారం ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను నెన్నెల మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యేను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా నియమించిన నేపథ్యంలో యాదాద్రి దేవస్థానంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.భక్తులకు ఆయన విశిష్ట సేవలు అందించాలని,అదేవిధంగా ఆలయ అభివృద్ధికి సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు.ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో నాయకులు బొమ్మెన హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ ఫారాలు పంపిణీ చేసిన మంత్రి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు14వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్,బిఎల్ఓ,బిఎల్ఎ లు ఓటరు సవరణ ప్రక్రియపై నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక,ఎక్సైజ్,సాంస్కృతిక,పురావస్తు శాఖ మంత్రి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి జూపల్లి కృష్ణారావు,మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ముషం రవి ప్యానెల్ ఘన విజయం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్:.చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ముషం రవి నేతృత్వంలోని ప్యానెల్ ఘన విజయం సాధించింది. సంఘం అధ్యక్ష పదవికి ముషం రవి (తండ్రి: సాంబయ్య) పోటీ చేయగా, పాలకవర్గ సభ్యులుగా గంజి రమేష్ (తండ్రి: బక్కయ్య), గంజి రమేష్ (తండ్రి: ఈశ్వరయ్య), రాపోలు గణేష్ (తండ్రి: రంగయ్య శ్రీశైలం), చిట్టిప్రోలు రమేష్ (తండ్రి: పుల్లయ్య), కటకం వెంకటేశ్వర్లు, రాపోలు బిక్షం, రాపోలు శేషమ్మ, గంజి వెంకమ్మ నామినేషన్లు దాఖలు చేశారు. నేడు నిర్వహించిన ఎన్నికల్లో వీరంతా అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు.విజేతలకు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముషం రవి మాట్లాడుతూ, చేనేత సహకార సంఘం ద్వారా సభ్యులు, చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు.విజయోత్సవంలో భాగంగా గెలుపొందిన అభ్యర్థులను అభిమానులు పూలమాలలు వేసి, కుంకుమతో సత్కరించి, స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వార్డులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాసులు, రాపోలు శంకర్ వేణుబాబు, గుర్రం నరేందర్, గంజి రమేష్ (చుక్కయ్య), గంజి పాండరి, సీహెచ్ కిరణ్, రాజుతో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు బజార్ ఏరియా పాఠశాల విద్యార్థి ఎంపిక.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణానికి చెందిన బద్రి తాండవ కృష్ణ సేన12వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారయ్య,జెడ్ పి ఎస్ ఎస్ బజార్ ఏరియా పాఠశాల పిఈటి కిన్నెర పద్మ లు తెలిపారు.గత మే నెలలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ట్రయాత్లన్ సి విభాగంలో ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు.ఈనెల 12నుండి హైదరాబాద్ కొల్లూర్ లోని గౌడియం పాఠశాల అకాడమీ స్టేడియంలో జరగనున్న 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్,జూనియర్స్,మెన్,ఉమెన్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లోను రాణించి మెడల్ సాధించనున్నట్లు వారు ధీమా వ్యక్తం చేశారు.బజార్ పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన అడిచెర్ల అక్షయ,ఆర్సం చిన్మయిశ్రీ లు ఎంపికైనట్లు కార్యదర్శి తెలిపారు.

## ఓటు హక్కు పరిరక్షణకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలి..
## తాండూర్‌లో స్వయంగా ఎస్ఐఆర్ ఫారమ్ నింపిన ఎంపీ



బెల్లంపల్లి (లోకల్ గైడ్)ప్రజాస్వామ్యానికి ఓటే బలం,ప్రతి అర్హుడి ఓటు హక్కు సురక్షితంగా ఉండాలనే సంకల్పంతో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ తాండూర్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వేలో స్వయంగా పాల్గొన్నారు.ప్రజల ఇళ్లకు వెళ్లి వారి వివరాలను తెలుసుకుని,తన స్వహస్తాలతో ఎస్ఐఆర్ ఫారమ్‌లను నింపుతు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఎంపి వంశీకృష్ణ మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైందని,ఒక్క అర్హుడి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా,ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు.అనంతరం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అక్కడ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ప్రతి చిన్నారికి పోలియో నివారణ చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజల మధ్యే ఉంటు వారి హక్కులు,సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా,న్యాయబద్ధంగా సాగాలని అధికారులను కోరారు.

## : మున్సిపల్ కార్యాలయ ఆవనలో విద్యార్థులకు అవగాహన సదస్సు.



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి జూలై 11 (లోకల్ గైడ్ తెలంగాణ)ఎస్ఐఆర్ పై తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక చొరవ. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రజలకు ఇబ్బంది కలగద్దు. క్షేత్రస్థాయిలో విద్యార్థులకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన. వార్డుకు ఇద్దరు చొప్పున ఎంపిక. మున్సిపల్ కార్యాలయ ఆవనలో విద్యార్థులకు అవగాహన సదస్సు.ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొరవ చూపించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్ ఐ ఆర్ పై



అవగాహన నిర్వహించేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించి వార్డుల వారిగా నియమించాలని ఆదేశాలు జారీ చేయడంతో, శనివారం మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ విద్యార్థులతో సమావేశం నిర్వహించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు గాను వార్డుకు ఇద్దరు చొప్పున విద్యార్థులను నియమించి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఓటు హక్కు పత్రాలను నింపే బాధ్యతను అప్పగించారు. దీంతో క్షేత్రస్థాయిలో విద్యార్థులు శనివారం నుండే వార్డుల వారీగా వెళ్లి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కల్పించి వారికి చేదోడువాదోడుగా ఉంటూ, ఓటు హక్కు పత్రాలను నింపే బాధ్యతను తీసుకోనున్నారు.దీంతో ఎస్ఐఆర్ పై ప్రజలకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో సుల్తానాబాద్ మున్సిపల్ పాలకవర్గం చర్యలు చేపట్టింది. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఈనెల 24 చివరి తేదీ కావడంతో, మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఏడవ వార్డు కౌన్సిలర్ ప్రదీప్ తదితరులు ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా బిఎల్ఓ లకు ప్రజలకు కొంత ఉపశమనం కలగనుంది. మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ప్రతి ఒక్క ఓటు ఎవ్వరు కోల్పోకుండా చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఎలాంటి అనుమానాలు ఉన్న బిఎల్ఓ లతోపాటు మున్సిపల్ లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లను ఉపయోగించుకోవాలని, ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే తమకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే ఇబ్బందులను తొలగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్లు సిద్ధ తిరుపతి, కల్వల శంకరమ్మ ఓదెలు తదితరులు సందర్శించారు.

## మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్‌నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దేవేందర్ తండ్రి జంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం షాద్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన రబ్బానీ మృతిచెందిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేగూరి వేణుగోపాల్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), పిన్నమోని గోపాల్, మాజీ కౌన్సిలర్ వెంకట్రాం రెడ్డి, యుగంధర్, నాయకులు చీపిరి రవి యాదవ్, బాలాజీ, ఫరీద్, అజహర్, రహమత్ అలీ, పాండు తదితరులు ఉన్నారు..

## ఎస్సీలకు మంజూరు చేసిన చింతూరు అంగన్వాడీ పోస్టులు వారికే చెందాలి

ఏజెన్సీలో ఎస్సీ విద్యార్థులు బ్రతుక వద్ద

యం ఎస్ పీ మండల అధ్యక్షులు పేట సమ్మలు



వాజేడు, లోకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు మండలంలో చింతూరు అంగన్వాడీ పోస్టులపై గ్రామ ఎస్సీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోని వాజేడు మండల యం ఎస్ పీ మండల అధ్యక్షులు పేట సమ్మలు మాట్లాడుతూ చింతూరు గ్రామ పంచాయతీకి అంగన్వాడీ పోస్టులు ఎస్సీ కి రాగా ఆ పోస్టులకు వ్యతిరేకంగా ఎస్టీలు అడ్డు పడుతున్నారని ఆరోపించారు .భారత రాజ్యాంగం ప్రకారం ఎస్సీ ఎస్టీలకు వచ్చిన పోస్టులను గాని వారికి వచ్చిన పథకాల పై గానీ ఎవరు వ్యతిరేకించే విధంగా ప్రభుత్వం చెపేటవ్వద్దన్న విషయం అందరికి తెలిసినదే.కానీ పేదరిక కుటుంబాల నుండి అత్యున్నత చదువులు చదువుకున్న చింతూరు గ్రామ ఎస్సీలు ఈ పోస్టులకు అనర్హులు అంటూ తప్పుడు కూతలు కోస్తున్న ఎస్టీల పై తక్షణమే చర్యలు చేపట్టాలని .వారికి వచ్చిన పోస్టులపై ఎవరు అడ్డు వచ్చిన వారి పై కట్టిన చర్యలు తీసుకొనే విధంగా ముందుకు వెళ్తామని అక్కడి గ్రామస్తులు ఆరోపించారు.ఏజెన్సీ లో ఎస్సీలకు వచ్చిన అవకాశాలను కూడా ఎస్టీలు గుంజుకుంటే మరి ఎస్సీ వాసుల పరిస్థితి ఏంటి అంటూ వారికి కేటాయించిన పోస్టులలో వారికి అంకితం కావాలని కోరారు .

## గర్రెపల్లి మోడల్ స్కూల్ లో మాక్ ఎలక్షన్స్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 11(లోకల్ గైడ్ తెలంగాణ) గర్రెపల్లి మోడల్ స్కూల్లో శనివారం నమూనా ఎన్నికలు




నిర్వహించడం జరిగింది.విద్యార్థులలో భారత ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పించదానికి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించదానికి, సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ కోసం విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. గోర్ల బల్బీర్ కౌర్ గారు మరియు కొండయ్య రవీందర్, శ్రీనివాస్, అనిల్, సంధ్యఉపాధ్యాయ,ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణలో బీ.ఎల్.ఏలు క్రియాశీలకంగా వ్యవహరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 11 : ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణలో బూత్ లెవెల్ ఏజెంట్లు(బీఎల్ఏ) క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఇది కేవలం బూత లెవెల్ అధికారుల (బీఎల్ఓ) పని అని భావించకుండా, బీఎల్ఏ లు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. నిజామాబాద్ నగరంలోని 6వ డివిజన్ పరిధిలో గల భూలక్ష్మి మాత ఆలయం కమ్యూనిటి హాల్ లో శనివారం సాయంత్రం నగర మేయర్ కే.ఉమారాణితో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,



బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, పూర్తిస్థాయిలో తోడ్పాటు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంను బీ.ఎల్.ఓకు అందించేలా చూడాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి రోజు 50 ఎన్యూమరేషన్ ఫారంలు ఓటర్ల నుండి స్వీకరించి బీ.ఎల్.ఓలకు అందజేయవచ్చని సూచించారు. గడువు ముగింపు సమయం వరకు వేచి చూడకుండా, ముందుగానే ఎన్యూమరేషన్ ఫారంలు అందించేలా ఓటర్లకు అవగాహన కలిపించాలని అన్నారు. లేని పక్షంలో ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేయడానికి, అబ్సెంట్, షిఫ్టేడ్, డెత్/డబుల్ (ఏ.ఎస్.డీ) జాబితా రూపొందించడానికి సమయం సరిపోక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు వేగంగా తమ ఎన్యూమరేషన్ ఫారంలు అందించేలా బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో తిరుగుతూ కృషి చేయాలని సూచించారు. ఓటర్లు తగిన వివరాలు తెలుసుకునేందుకు వీలుగా వారికి సహకారం అందించేలా నగరంలోని ప్రతి మున్సిపల్ సర్కిల్ పరిధిలో హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, బోధన్, నిజామాబాద్ రూరల్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ఆశించిన రీతిలో వేగవంతంగా సాగుతోందని అన్నారు. నిజామాబాప్ అర్బన్ నియోజకవర్గంలో మాత్రం మందకొడిగా ఉందని పవర్ పాయింట్ ప్రొజెక్టర్ ద్వారా గణాంకాలతో సహా వివరించారు. అర్బన్ సెగ్మెంట్ లోనూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ వేగవంతం అయ్యేందుకు ఓటర్లు ఎన్నికల సంఘం వెబ్ సైట్ నుండి కూడా వివరాలు పొందవచ్చని సూచించారు. ఒకవేళ ఎవరికైనా గత ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా వివరాలు తెలియకపోయినా సరే, వారు ఎన్యూమరేషన్ ఫారం పై కనీసం సంతకం చేసి గడువు తేదీ లోపు బీ.ఎల్.ఓలకు అందించాలన్నారు. అప్పుడే వారి పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉంటుందని అన్నారు. ఒకవేళ ఎన్యూమరేషన్ ఫారం బీ.ఎల్.ఓలకు తిరిగి ఇవ్వకపోతే ఓటరు జాబితా నుండి పేరు గల్లంతు అవుతుందని కలెక్టర్ కరాఖండీగా తేల్చి చెప్పారు. ఎంతటి వారు అయినా, ఏ స్థాయిలో ఉన్నా సరే, ఎన్యూమరేషన్ ఫారం అందించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు పొందుపర్చలేకపోయిన వారికి, తప్పుగా వివరాలు నమోదు చేసిన వారికి ముసాయిదా జాబితాను వెల్లడి చేసిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నోటీసు ఇచ్చి, హియరింగ్ కు పిలుస్తారని కలెక్టర్ తెలిపారు. అప్పుడు వారు తగిన ధృవీకరణ పత్రాలు చూపిస్తే ఓటరు జాబితాలో పేరు నమోదు చేస్తారని అన్నారు. కానీ అసలుకే ఎన్యూమరేషన్ ఫారం తిరిగి ఇవ్వకపోతే మాత్రం ముసాయిదా ఓటరు జాబితానే పేరు ఉండదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటరు, ప్రత్యేకించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఓటర్లు అందరూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలను బీ.ఎల్.ఓలకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక చొరవ చూపాలని, ఇప్పటివరకు కొంత జాప్యం జరిగి ఉండవచ్చని, ఇకనైనా అర్బన్ లో ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా బీ.ఎల్.ఏల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, మల్లేష్ యాదవ్, వైష్ణవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, నిజామాబాద్ నార్త్ తహసిల్దార్ హరికిషోర్, బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలు, సూపర్వైజర్లు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\